

# విభారె

## తెలుగు దినపత్రిక

## VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL | ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి | ఆదివారం 19 సెప్టెంబరు 2021 | సంపుటి : 03 | సంచిక : 42 | పేజీలు : 4 | వెల : రూ 3-00

# మహిళలను గౌరవిస్తే మీకు 23 సీట్లు వచ్చేవి కావు: హోంమంత్రి సుచరిత



అమరావతి: ఎంతో సీనియర్, ఎన్నో పదవులు చేసిన అయ్యన్నపాత్రుడు ఒక దళిత మహిళ గురించి మాట్లాడిన తీరు అందరూ చూశారని హోంమంత్రి మేకతోటి సుచరిత ఆవేదన వ్యక్తం చేశారు. ఒక మహిళ కమిషనర్‌ను బట్టలు ఊడదీసి కొడతా అన్న వ్యక్తి ఇంతకంటే గొప్పగా మాట్లాడతాడని తాను అనుకోవడం లేదని ఈ సందర్భంగా పేర్కొన్నారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు.. అతడి వ్యాఖ్యలపై స్పందించకూడదనుకున్నా.. కానీ వాళ్ల వ్యవహరిస్తున్న తీరు బాధాకరమని తెలిపారు. దళిత జాతిలో పుట్టినందుకు తాను గర్వంగా భావిస్తున్నట్లు చెప్పారు. ఒక దళిత మహిళగా ఏ జన్మలోనూ ఇలాంటి భాష మాట్లాడలేనని వివరించారు. గొప్పతనమనేది మన ప్రవర్తన బట్టి వస్తుంది.. అతడి సంస్కారం ఏమిటో అర్థం అవుతుంది అని ఆగ్రహం వ్యక్తం చేశారు. హోంమంత్రి ఇచ్చింది సీఎం జగన్.. తనను గెలిపించింది నియోజకవర్గ ప్రజలు

### అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యలపై ఆగ్రహం

అని పేర్కొన్నారు. 'సీఎం జగన్‌ని మీరు మాట్లాడిన మాటలు ఏమిటి..? మీరు మహిళలను గౌరవించి ఉంటే మీకు 23 సీట్లు వచ్చేవి కాదు' హోంమంత్రి సుచరిత విమర్శించారు. 'వంగవీటి రంగాను చంపింది మీ హయాంలోనే కదా..? మీ హయాంలో ఒక హోంమంత్రిని హత్య చేశారు.. అప్పుడు మీకు శాంతి భద్రతలు గుర్తుకురాలేదా..? మీ మీద హత్యాయత్నం జరిగితే మీకు మద్దతుగా వైఎస్సార్ ఆందోళన చేశారు. మీరేమో జగన్‌పై దాడి జరిగితే కోడి కత్తి అన్నారు. జగన్ ఈ రోజు రాజీనామా చేయమంటే వెంటనే చేస్తాను.. మీరెవరు అడగడానికి..? మల్లెపూలు అమ్ముకునే వాళ్లు మనుషులు కదా...? గంజాయి అమ్ముకునే నువ్వే ద్రోహివి. ఒక దళిత మహిళను హోంమంత్రి చేస్తే మీకెందుకు కడుపు మంట."ఆత్మాభిమానమే ముఖ్యంగా బతుకుతున్న దళిత మహిళను నేను. ఏదైనా శాఖాపరంగా అడగండి సమాధానం చెప్తా! మీ పరిపాలనలో మహిళకు ఏ మేరకు న్యాయం చేశారు..? నా మీద మీరు చేసిన వ్యాఖ్యలపై చంద్రబాబు ఏమి చేస్తారో తేల్చుకోవాలి. లోపాలు ఉంటే ఎత్తి చూపండి సమాధానం చెప్తాం. కానీ వ్యక్తిగత దూషణకు వెళ్తే సహించేది లేదు. ఒక మహిళా హోంమంత్రినే ఇలా మాట్లాడుతున్నారంటే ఇక సామాన్య మహిళలపై ఎలా ప్రవర్తిస్తారు..? జోగి రమేశ్ ఒక లేఖ ఇవ్వడానికి వెళ్తే ఆయన కారు అద్దాలు పగలగొట్టారు. గతంలో కూడా అసెంబ్లీలో పాతరేస్తా అని మాట్లాడిన వాళ్లు ఇంతకంటే ఎలా ప్రవర్తిస్తారు?' అని హోంమంత్రి సుచరిత ప్రశ్నించారు.

# ప్రతిపక్షాలకు ఎందుకు జ్వరం వచ్చింది? :: మోదీ



న్యూఢిల్లీ : ఒక్క రోజులో 2.5 కోట్ల కోవిడ్-19 వ్యాక్సిన్ డోసుల టీకాకరణ రికార్డుపై ఓ రాజకీయ పార్టీ ఎందుకు ప్రతికూలంగా స్పందిస్తోందో చెప్పగలరా? అని ఓ వైద్యుడిని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అడిగారు. మోదీ 71వ జన్మదినోత్సవాల సందర్భంగా శుక్రవారం దేశవ్యాప్తంగా కేవలం ఒక రోజులోనే 2.5 కోట్ల వ్యాక్సిన్ డోసులను ప్రజలకు ఇచ్చి, రికార్డు సృష్టించిన సంగతి తెలిసిందే. గోవాలో నూటికి నూరు శాతం తొలి డోసు వ్యాక్సినేషన్ పూర్తయిన సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శనివారం గోవాలోని వైద్యులు, హెల్త్ వర్కర్లు, ఇతర ఫ్రంట్‌లైన్ వర్కర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. గోవా మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ డాక్టర్ నితిన్ ధూప్‌డలే ప్రధానితో మాట్లాడారు. డాక్టర్ నితిన్‌తో మోదీ మాట్లాడుతూ కాంగ్రెస్‌ను పరోక్షంగా ప్రస్తావించారు. "నేను వైద్యుడిని కాదు, వైద్య నిపుణుడిని కాదు, కానీ ప్రతికూల దుష్ప్రభావాలు, లేదా, జ్వరం వస్తుందని, అధిక జ్వరం వస్తే, మానసిక సమతుల్యత దెబ్బతింటుందని డాక్టర్లు చెబుతారు. ప్రతి వంద వ్యాక్సినేషన్లకు ఒకరిద్దరు వ్యాక్సిన్ సైడ్ ఎఫెక్ట్స్ గురించి చెప్తూ ఉంటారు. నిన్న మనం 2.5 కోట్ల డోసులను వేయగలిగాం. బహుశా ప్రపంచంలో ఒక రోజులో ఇది అత్యధికం కావచ్చు. కానీ నిన్న అర్ధరాత్రి ఈ లెక్కలను ప్రకటించిన తర్వాత ఓ రాజకీయ పార్టీ కొంత ప్రతికూల ప్రతిస్పందనను కనబరచడం ప్రారంభించింది. వారికి జ్వరం వచ్చినట్లు విన్నాను, ఇది సాధ్యమేనా? దీనిలో తర్కం ఉందా?" అని అడిగారు. డాక్టర్ నితిన్ మాట్లాడుతూ ప్రజలకు తాము ఇవ్వబోతున్న వ్యాక్సిన్ గురించి వివరించి చెప్పామన్నారు. ఆ వ్యాక్సినేషన్ వల్ల కలిగే సైడ్ ఎఫెక్ట్స్ గురించి కూడా చెప్పామన్నారు. ఒకవేళ వ్యాక్సిన్ రియాక్షన్ వస్తే వెంటనే తమను సంప్రదించాలని హెల్ప్‌లైన్ నంబరును ఇచ్చామని తెలిపారు. అంతకుముందు గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ మాట్లాడుతూ, వ్యాక్సినేషన్ టార్గెట్లను గోవా అధిగమించిందన్నారు. ఫస్ట్ డోస్ వ్యాక్సినేషన్ టార్గెట్‌లో 102 శాతం సాధించినట్లు చెప్పారు. నూటికి నూరు శాతం కోవిడ్-19 వ్యాక్సిన్ తొలి డోస్ వ్యాక్సినేషన్ పూర్తయిన రాష్ట్రాల్లో హిమాచల్ ప్రదేశ్, గోవా ఉన్నాయి.

# ప్రధాని మోదీని కలిసిన చినజీయర్ స్వామి, జూపల్లి రామేశ్వర్ రావు

న్యూఢిల్లీ : ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీని త్రిదండి చినజీయర్ స్వామి, జూపల్లి రామేశ్వర్‌రావు శనివారం ఉదయం కలిశారు. భగవత్ రామానుజాచార్యుల సహస్రాబ్దీ ఉత్సవాలకు, సమతామూర్తి విగ్రహావిష్కరణకు హాజరు కావాలంటూ ప్రధాని మోదీని చినజీయర్ స్వామి ఆహ్వానించారు. సహస్రాబ్ది మహోత్సవాల విశిష్టతను మోదీకి చినజీయర్ స్వామి వివరించారు. 216 అడుగుల రామానుజాచార్య పంచలోహ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు. మైహోం గ్రూప్ అధినేత డాక్టర్ జూపల్లి రామేశ్వరరావు మోదీకి రామానుజ ప్రాజెక్టు



వివరాలను తెలిపారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఈ వేడుకలను నిర్వహించనున్నారు. సమతాస్ఫూర్తి కేంద్రం విశిష్టతను, స్టాట్యూ ఆఫ్ ఈక్వాలిటీకి ప్రతిబింబంగా ఏర్పాటు చేసిన 216 అడుగుల రామానుజాచార్య పంచలో విగ్రహ విశిష్టతను, అక్కడ కొలువుదీరనున్న 108 దివ్యదేశాల వివరాలను మోదీ ఆసక్తిగా తెలుసుకున్నారు. ప్రపంచ శాంతి కోసం చిన్న జీయర్ స్వామి చేస్తున్న ఈ ప్రయత్నాన్ని అభినందించిన ప్రధాని మోదీ.. విగ్రహ ఆవిష్కరణకు తప్పక వస్తానని హామీ ఇచ్చారు. గడిచిన ఐదు రోజులుగా ఢిల్లీలో పర్యటించిన త్రిదండి చిన్న జీయర్ స్వామి దేశ ప్రముఖులకు ఆహ్వాన పత్రికలు అందించారు. రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌ను మంగళవారం కలిసిన చిన్నజీయర్ స్వామి.. సమతామూర్తి విగ్రహావిష్కరణకు ఆత్మీయంగా ఆహ్వానించారు. రామానుజాచార్య విగ్రహ విశేషాలను.. ఏర్పాటు చేయడానికి గల కారణాలను రాష్ట్రపతికి వివరించారు. ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి తప్పక హాజరవుతానని రాష్ట్రపతి హామీ ఇచ్చారు. రాష్ట్రపతిని కలిసిన అనంతరం? ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీ, కిషన్ రెడ్డి, అశ్విన్ చూబె, భూపేంద్ర యాదవ్‌తో పాటు సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ఎన్వీ రమణను కలిసి రామానుజ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవానికి ఆహ్వానించారు చిన్నజీయర్ స్వామి. అనేక విశిష్టతలతో నిర్మితమవుతున్న సమతాస్ఫూర్తి కేంద్రం తుది మెరుగులు దిద్దుకుంటోంది. రూ. వెయ్యి కోట్లతో మొత్తం 200 ఎకరాల్లో నిర్మితమవుతున్న ఈ కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న స్టాట్యూ ఆఫ్ ఈక్వాలిటీని 216 ఫీట్ల ఎత్తులో ఏర్పాటు చేస్తున్నారు.

# పంజాబ్ సీఎం పదవికి కెప్టెన్ అమరీందర్ రాజీనామా..

న్యూఢిల్లీ: అసెంబ్లీ ఎన్నికలకు ముందు పంజాబ్ రాజకీయాల్లో భారీ మార్పు చోటుచేసుకున్నది. తీవ్ర ఒత్తిడిలో ఉన్న పంజాబ్ సీఎం అమరీందర్ సింగ్ తన పదవి రాజీనామా చేశారు. కాసేపటి క్రితం ఆయన పంజాబ్ గవర్నర్ భన్వరిలాల్ పురోహిత్‌ను కలిశారు. తనతో పాటు తన మంత్రిమండలి రాజీనామాలను గవర్నర్‌కు సమర్పించారు. ఈ విషయాన్ని పంజాబ్ సీఎం మీడియా అడ్వైజర్ రవీణ్ తుక్రాల్ తెలిపారు. తన తండ్రి కెప్టెన్ అమరీందర్ రాజీనామా




చేయనున్నట్లు ఆయన కుమారుడు రణీందర్ సింగ్ కొన్ని గంటల ముందు తన ట్విట్టర్‌లో వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ వైఖరి పట్ల సీరియస్‌గా ఉన్న కెప్టెన్ అమరీందర్ తన సీఎం పదవికి గుడ్‌బై చెప్పనున్నట్లు తెలిసిందే. ఇలాంటి అవమానాలతో పార్టీలో కొనసాగలేనని సోనియా గాంధీతో ఆయన చెప్పినట్లు సమాచారం. ఎమ్మెల్యేలతో మీటింగ్ నిర్వహించేందుకు పార్టీ సమాయత్తమైన వేళ కెప్టెన్ అమరీందర్ రాజీనామా నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. గవర్నర్ నివాసం ముందు అమరీందర్ మీడియాతో మాట్లాడారు. మూడవ సారి తనను అవమానించినట్లు ఆయన అన్నారు. రాజీనామా చేయాలని ఇవాళ ఉదయమే నిర్ణయానికి వచ్చినట్లు చెప్పారు. కాంగ్రెస్ చీఫ్‌కు తన నిర్ణయాన్ని చెప్పినట్లు వెల్లడించారు.

# డాన్సింగ్ విత్ డ్రీమ్స్ కవితా సంకలనాన్ని విడుదల చేసిన సీఎం జగన్



అమరావతి: ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదిత్యనాథ్ దాస్ రాసిన డాన్సింగ్ విత్ డ్రీమ్స్ కవితా సంకలనాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శనివారం విడుదల చేశారు. ఈ పుస్తకాన్ని సీఎం తన నివాసంలో విడుదల చేశారు. ఆదిత్యనాథ్ దాస్ సాహిత్యాభిమానాన్ని ప్రత్యేకంగా సీఎం అభినందించారు. ఈ సందర్భంగా తన కవితా సంకలనంలోని ఒక పెయింటింగ్‌ను సీఎంకు చీఫ్ సెక్రటరీ బహూకరించారు. ఈ కార్యక్రమంలో పుస్తక ప్రచురణకర్త రామ్ ప్రసాద్ పాల్గొన్నారు

# ఏపీ ఫైబర్‌నెట్ కేసులో సాంబశివరావు అరెస్ట్




విజయవాడ: ఏపీ ఫైబర్ నెట్ కేసులో సాంబశివరావు అరెస్టయ్యారు. గత ప్రభుత్వంలోన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఎండీగా ఆయన పనిచేశారు. ఇప్పటికే సాంబశివరావు, హరిప్రసాద్‌లను సీఐడీ విచారించింది. విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో వైద్య పరీక్షలు అనంతరం సాంబశివరావును సీఐడీ అధికారులు కోర్టులో హాజరుపర్చనున్నారు. టెర్రా సాఫ్ట్ కంపెనీకి సాంబశివరావు నిబంధనలకి విరుద్ధంగా టెండర్లు కట్టబెట్టినట్లు సీఐడీ గుర్తించింది. ఫైబర్ నెట్‌లోని తొలి ఫేజులో రూ. 320 కోట్ల టెండర్లలో రూ. 121 కోట్ల అవినీతిని సీఐడీ గుర్తించింది. ఇప్పటికే ఈ అక్రమాలపై 19 మందిపై సీఐడీ కేసు నమోదు చేసింది. ఏ-1గా వేమూరి హరిప్రసాద్, ఏ-2గా సాంబశివరావులపై కేసు నమోదైంది. గత నాలుగైదు రోజులుగా వేమూరితో పాటు సాంబశివరావును కూడా సీఐడీ పలుమార్లు విచారించింది. బ్లాక్ లిస్ట్ లో ఉన్న టెర్రా సాఫ్ట్‌కి టెండర్లు దక్కేలా వేమూరి హరిప్రసాద్, మాజీ ఎండి సాంబశివరావు చక్రం తిప్పారు.

# ఏపీకి పార్లమెంట్ కమిటీ ప్రశంసలు

### ఏపీలో 'దిశ' పోలీస్‌స్టేషన్ పనితీరు అద్భుతం




విశాఖపట్నం: ఏపీపై పార్లమెంట్ మహిళా భద్రత, సాధికారిత కమిటీ ప్రశంసలు కురిపించింది. విశాఖలోని 'దిశ' పోలీస్‌స్టేషన్‌ను పార్లమెంట్ కమిటీ శనివారం సందర్శించింది. కమిటీకి దిశ పీఎస్ పనితీరును దిశ స్పెషల్ అధికారి డీఐజీ రాజకుమారి, సీపీ మనీష్‌కుమార్ వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో దిశ పోలీస్‌స్టేషన్ పనితీరు అద్భుతమని పార్లమెంట్ కమిటీ ప్రశంసించింది.

# పరిషత్ ఓట్ల లెక్కింపుపై గుంటూరులో ఎస్ఈసీ సమీక్ష



గుంటూరు: ఆంధ్రప్రదేశ్‌లో ఆదివారం పరిషత్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఉన్న నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్నీ సమీక్ష నిర్వహించారు. గుంటూరులోని కలెక్టరేట్‌లో ఆమె అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ఓట్ల లెక్కింపుపై చర్చించారు. సమీక్ష అనంతరం ఆమె కౌంటింగ్ కేంద్రాలను సందర్శించనున్నారు. సమావేశంలో కలెక్టర్ వివేక్ యాదవ్, డీఐజీ త్రివిక్రమ వర్మ, ఎస్పీ ఆరీఫ్ హాఫిజ్, రూరల్ ఎస్పీ విశాల్ గున్నీ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ పునరావాస కేంద్రంగా ఏయూ: టీఎన్ఎస్ఎఫ్

విశాఖ: రాజకీయ పునరావాస కేంద్రంగా ఏయూ మారిందని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రణవ్ గోపాల్ ఆరోపించారు. ఏయూలో జరుగుతున్న అవినీతి, కక్ష సాధింపుపై మంత్రిని ఆదిమూలపు సురేష్ ను కలిసేందుకు వచ్చామని ఆయన తెలిపారు. మంత్రిని కలువకుండా తమను అడ్డగించారన్నారు. ఏయూ వీసీని పదవి నుంచి తప్పించాలని ఆయన డిమాండ్ చేసారు. ఏయూ ప్రతిష్టను కాపాడే చర్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలని ప్రణవ్ గోపాల్ కోరారు. ఉన్నత విద్యామండలి ప్రణాళికాబోర్డు సమావేశానికి మంత్రి ఆదిమూలపు సురేష్ హాజరయ్యారు.

# సూపర్ హోం మినిస్టర్ మీడియా ముందుకు రారు: అనిత

అమరావతి: ఆడబిడ్డలను చంపినా, హత్యలు, అత్యాచారాలు జరిగినా సూపర్ హోం మినిస్టర్ మీడియా ముందుకు రారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వంగలపూడి అనిత అన్నారు. జగన్‌ను ఎవరైనా ఓ మాట అంటే స్క్రిప్టు పట్టకుని వస్తారని విమర్శించారు. ఓ పేపరు నుండి వచ్చిన బ్రోకర్ హయాంలో శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందని చెప్పడానికి ఆధారాలు చాలా ఉన్నాయన్నారు. వంగవీటి మోహన్ రంగా హత్య జరిగినప్పుడు చంద్రబాబు సీఎంగా లేరన్నారు. 30 ఏళ్ల నాటి ఘటనలను నెమరేసుకుంటూ.. అప్పుడు శాంతి భద్రతలు లేవని, ఇప్పుడు మేము



కాపాడుతున్నామని చెప్పడానికి సిగ్గుండాలన్నారు. అయ్యన్నపాత్రుడు మాట్లాడిన దాంట్లో తప్పులేదన్నారు. ఉన్నపదవికి న్యాయం చేయాల్సింది పోయి ఎవరి అడుగులకో మడుగులొత్తుతూ మోకాళ్ల కింద నీళ్లు తాగడం సిగ్గుమాలిన చర్యన్నారు. లేని దిశ చట్టంతో ముగ్గురికి ఉరిశిక్ష వేసి, 20 మందికిపైగా శిక్షలు వేసామని చెప్పడానికి సిగ్గుందా? అని ఆమె ప్రశ్నించారు.

# త్వరలోనే యూనివర్సిటీల్లో ఖాళీలను భర్తీ చేస్తాం: ఆదిమూలపు

విశాఖ: త్వరలోనే యూనివర్సిటీల్లో ఖాళీలను భర్తీ చేస్తామని మంత్రి ఆదిమూలపు సురేష్ ప్రకటించారు. శనివారం ఆయన మీడియాతో 2,500 అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకానికి ఫిబ్రవరిలో నోటిఫికేషన్ ఇస్తామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని ప్లానింగ్ బోర్డు ఏపీలోనే ఉందన్నారు. వెటర్నరీ, అగ్రికల్చర్, మెడికల్ వర్సిటీలను ఒకే పరిధిలోకి తెచ్చామని, విద్యకు పేదరికం అడ్డురాకూడదనే సీఎం జగన్ ఆలోచన అని తెలిపారు. విద్య, సంక్షేమంపై రూ. 26 వేల కోట్లు ఖర్చు చేశామని పేర్కొన్నారు. ప్రైవేట్ యూనివర్సిటీలకు



తాము వ్యతిరేకం కాదని ప్రకటించారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు లోబడితే అనుమతిస్తామని ఆదిమూలపు సురేష్ చెప్పారు.

# సంపాదకీయం

ఆదివారం 19 సెప్టెంబరు 2021

## రొయ్యల కోసం యుద్ధాలకు సిద్ధమవుతున్న దేశాలు.

ప్రపంచంలో పరోక్ష యుద్ధ వాతావరణం నెలకొని ఉందని భావిస్తున్నారు అందరూ. కానీ, ఇది ప్రత్యక్ష యుద్ధంగానే మారిపోయే పరిస్థితులు వస్తున్నాయి. ఆధిపత్యం కోసం దేశాల మధ్యలో సాగుతున్న ఈ యుద్ధంలో ప్రస్తుతం ఆర్థిక వనరులను దెబ్బతీయడం అనే కోణంలో చైనా యుద్ధ ప్రణాళికలు అమలు చేస్తోంది. అమెరికా..ఆస్ట్రేలియాల మధ్య ఉన్న ఆర్థిక సంబంధాలను దెబ్బతీయడమే ప్రాధాన్యంగా చైనా పాచికలు విసురుతోంది. అందులో భాగంగానే బీజింగ్ ఆస్ట్రేలియాకు అర బిలియన్ డాలర్ల రొయ్యల ఎగుమతులను నిరోధించింది. ఎలా అంటే.. ఇండో–పసిఫిక్ ప్రాంతంలో ఎక్కువగా లభించే రొయ్యలు ఆస్ట్రేలియాకు దొరకకుండా చేయడం కోసం ఆ ప్రాంతంలో బీజింగ్ పట్టు సాధించే ప్రయత్నాలు చేస్తోంది. ఇది ఈ ప్రాంతంలో ఆస్ట్రేలియా–చైనాల మధ్య ఒక విచిత్రమైన యుద్ధ విన్యాసాన్ని సృష్టిస్తోంది.ఇదే కాకుండా తైవాన్ సార్వభౌమత్వాన్ని కాపాడటానికి అమెరికన్లతో కలిసి చేరడానికి ఆస్ట్రేలియా ప్రయత్నిస్తే.. తన సైనిక స్థావరాలపై ప్రతీకార క్షిపణి దాడులను చేస్తామని ఈ జూలై 21న నేరుగానే చైనా ఆస్ట్రేలియాను బెదిరించింది. ఆఫ్ఘనిస్తాన్ ప్రభుత్వ వికారమైన పతనం నుంచి వాషింగ్టన్ హిందూ మహాసముద్రం.. పసిఫిక్ ప్రాంతంలో గస్తీ ముమ్మరం చేసింది. అయితే, ఈ ప్రాంతంలోని అర డజను దేశాలు ప్రత్యేకంగా చైనాతో గొడ్డు మాంసం కోసం చైనాతో సంబంధాలు కలిగి ఉన్నాయి. దక్షిణ చైనా సముద్రంలో ఉన్న స్ప్రట్‌లీ ద్వీపాల యాజమాన్యం, ఈశాన్య ఆసియాకు ప్రధాన సముద్ర వాణిజ్య మార్గాల్లో స్మాక్, రైట్ డాబ్. ఈ ద్వీపాలు పౌర, నావికా దళాల కదలికలను పర్యవేక్షించడానికి గొప్ప ప్రదేశం. చైనీస్ రహస్య సముద్ర విన్యాసాలు, స్ప్రాట్లీస్‌లోని ఫియరీ క్రాస్ రీఫ్‌లో ఎయిర్‌ఫీల్డ్ నిర్మాణం తైవాన్, ఫిలిప్పీన్స్, వియత్నాం, జపాన్, మలేషియాలను కలవరపెడుతోంది, అయితే టోక్యో 1951 లో ఈ దీవులపై తన వాదనను వెనక్కి తీసుకుంది.మాదకద్రవ్యాల అక్రమ రవాణా ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆస్ట్రేలియాకు మరణశిక్ష వంటి ఏకైక సంఘటనలతో కొత్త ప్రచ్ఛన్న యుద్ధం ప్రారంభమైంది. చైనా జాత్యహంకారం కారణంగా పర్యాటకం లేదా అధ్యయనాల కోసం ఆస్ట్రేలియాకు వెళ్లవద్దని తన ప్రజలకు సూచించింది. ఆర్థిక రంగంలో విషయాలు సమానంగా కఠినంగా ఉన్నాయి. మొర్రిసన్ ప్రభుత్వం బిడెన్ ఆర్థిక సంబంధాలకు దగ్గరగా ఉన్నప్పుడు, ఉ7 ఆస్ట్రేలియాకు మద్దతుగా గట్టిగా నిలబడింది. బ్రిటీష్ ప్రధాని బోరిస్ జాన్సన్ ఆసీస్‌తో భుజం భుజం కలిపి నిలబడ్డారు. ఫ్రాన్స్ మాక్రాన్ సెంటిమెంట్‌ను ప్రతిధ్వనించింది. అయితే వీరిలో ఎవరూ కూడా చైనాతో వాణిజ్య యుద్ధానికి దిగడం ఇష్టపడటం లేదు.ఇక వుహాన్ కోవిడ్ కనెక్షన్‌పై లోతైన దర్యాప్తు కోసం ఆస్ట్రేలియన్ పిలుపు బీజింగ్‌కు మరింత కోపం తెప్పించింది. మైనారిటీకి వ్యతిరేకంగా మానవ హక్కుల ఉల్లంఘనలకు, ప్రపంచ ఆర్థిక వ్యవస్థను నిర్వీర్యం చేసే లక్ష్యంతో దాని అన్యాయమైన ధరలకు ఉ7 ను ప్రేరేపితం చేసి ఆస్ట్రేలియా చైనాను కట్టడి చేసింది. ఇది ఇంకాస్త ఆజ్యం పోసింది.వాస్తవానికి, 'ప్రచ్ఛన్న యుద్ధం' అనే లేబుల్ తప్పుగా చెప్పవచ్చు, ఎందుకంటే ఇవన్నీ ఇప్పుడు చాలా చురుకుగా మరియు ఘర్షణగా ఉన్నాయి. స్పష్టంగా, మోరిసన్ తన దేశం తన ప్రధాన వాణిజ్య భాగస్వామిగా చైనా కోల్పోవడం వల్ల దెబ్బతింటుందని, అయితే సార్వభౌమాధికారం లొంగిపోవడం కంటే ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుందనే ప్రకటన పరిస్థితి తీవ్రతను సూచిస్తుంది. అణుశక్తిని పొందడానికి ఆసీస్ ఏడవ దేశంగా మారినప్పటికీ, మోరిసన్ అణుశక్తిగా ఉండాలనే ఉద్దేశాన్ని తిరస్కరించారు.చైనా ఈ ఇండో–పసిఫిక్ జలాల్లో చూపించే విస్తరణ ఆశయం ఇప్పుడు ఒక నిర్దిష్ట సామూహిక ప్రతిఘటన ద్వారా నెరవేరుతుందనే సందేశాన్ని పంపడానికి స్పష్టమైన చర్యలు తీసుకోవడం కనిపిస్తోంది. ఈ భాగస్వాముల మధ్య సంయుక్త నావికా వ్యాయామాలు పెరగడం ఖాయం. ఈ ప్రాంతంలో అధికార సమతుల్యతలో ప్రధాన పాత్ర పోషిస్తున్న జపాన్, భారతదేశం వంటి దేశాలు ఇప్పుడు కొత్త కూటమికి.. బీజింగ్–కాన్బెర్రా సంబంధాల పతనానికి మౌనంగా కృతజ్ఞతలు తెలుపుతాయి. యునైటెడ్ స్టేట్స్,జపాన్,ఆస్ట్రేలియా,ఇండియామధ్యక్వాడ్రిలేటరల్ సెక్యూరిటీ బంధం బలపర్చడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

## నిండు కుండలా ప్రాజెక్టులు



శ్రీశైలం, సెప్టెంబర్ 18,(న్యూస్ పల్స్) ఎగువన కురుస్తున్న భారీ వర్షాలలో కృష్ణా నదికి వరద ప్రవాహం పోటెత్తుతోంది. దాంతో కృష్ణా నదిపై తెలుగు రాష్ట్రాల్లో నిర్మించిన ప్రాజెక్టులన్నీ నిండుకుండలా కళకళలాడుతున్నాయి. భారీ వర్షాల కారణంగా మహబూబ్ నగర్ జిల్లాలోని జూరాల ప్రాజెక్టుకి భారీ వరద పోటెత్తింది. ప్రాజెక్టుకు గంట గంటకు వరద ఉధృతి పెరుగుతోంది. దాంతో జూరాల జలకళ సంతరించుకుంది. ప్రాజెక్టుకు 1లక్ష 70 వేల క్యూసెక్కుల ఇన్ ఫ్లో వస్తుండగా 20 గేట్లను ఎత్తా నీటిని దిగువకు వదిలారు అధికారులు. దీంతో 1లక్ష 69 వేల క్యూసెక్కుల నీరు దిగువన శ్రీశైలం వైపు పరవళ్లు తొక్కుతోంది. ఇక జూరాల ఎగువ జల విద్యుత్ కేంద్రంలో ఐదు యూనిట్ల ద్వారా 195 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నారు. దిగువ జూరాల జల విద్యుత్ కేంద్రంలో ఆరు యూనిట్ల ద్వారా 240 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 318.516 మీటర్లు కాగా, ప్రస్తుత నీటిమట్టం 317.920 మీటర్లుగా ఉంది. కాగా, ఎగువ నుంచి భారీ వరద వస్తుండడంతో, కృష్ణా నది పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మత్స్యకారులు చేపల వేటకు వెళ్లొద్దని అధికారులు హెచ్చరిక జారీ చేశారు.

జలకళతో శ్రీశైలం జలాశయం..

జూరాల ప్రాజెక్టు నుంచి శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతోంది. దీంతో అలర్ట్ అయిన అధికారులు.. జలాశయం 5 గేట్లను 10 అడుగుల మేరకు ఎత్తి దిగువ నాగార్జున సాగర్‌కు నీటిని విడుదల చేశారు. ప్రాజెక్టు ఇన్‌ఫ్లో 2,25,819 క్యూసెక్కులు కాగా, ఔట ఫ్లో 1,98,996 క్యూసెక్కులుగా ఉంది. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 885.00 అడుగులు కాగా, ప్రస్తుతం జలాశయంలో 884.80 అడుగుల మేర నీరు ఉంది. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.8070 టీఎంసీలు. ప్రస్తుతం ప్రాజెక్టులో 214.8450 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఎగువ నుంచి వరద ప్రవాహం కొనసాగుతుండటంతో.. ప్రాజెక్టు కుడి, ఎడమ గట్టు జలవిద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోంది.

తుంగభద్ర జలాశయం..

తుంగభద్ర జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతోంది. ప్రాజెక్టు నిండుకుండగా ఉండటంతో.. 10 గేట్లు ఎత్తి దిగువకు నీరు విడుదల చేశారు అధికారులు. ప్రాజెక్టు ఇన్‌ఫ్లో 45,983 క్యూసెక్కులు, అవుట్ ఫ్లో 31,239 క్యూసెక్కులు. జలాశయం పూర్తి స్థాయి నీటి మట్టం 1633.00 అడుగులు కాగా, ప్రస్తుత నీటి మట్టం 1632.88 అడుగులుగా ఉంది. జలాశయం పూర్తి స్థాయి నీటి నిల్వ 100.855 టీఎంసీలు కాగా, ప్రస్తుతం జలాశయంలో 100.393 టీఎంసీలు నీరు నిల్వ ఉంది.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు వివరాలు..

నల్లగొండ జిల్లాలోని నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు భారీగా వరద ప్రవాహం వచ్చి చేరుతోంది. దాంతో అధికారులు అలర్ట్ అయ్యారు. ప్రాజెక్టు 10 క్రస్ట్ గేట్లు 5 ఫీట్ల మేర ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. ప్రాజెక్టు వరద వివరాలు ఇలా ఉన్నాయి.

ప్రాజెక్టు ఇన్ ఫ్లో: 2,16,137 క్యూసెక్కులు.

అవుట్ ఫ్లో: 1,33,137 క్యూసెక్కులు.

పూర్తిస్థాయి నీటిమట్టం : 590.00 అడుగులు.

ప్రస్తుత నీటిమట్టం : 589.70 అడుగులు.

పూర్తిస్థాయి సామర్థ్యం : 312.0450 టీఎంసీలు.

ప్రస్తుతం నీటి నిల్వ : 311.1486 టీఎంసీలు

## తస్సా దియ్యా... రొయ్య బాగు బాగు



ఏలూరు, సెప్టెంబర్ 18, (న్యూస్ పల్స్)సముద్రంలో వేటకు వెళ్లాలంటే మత్స్యకారుల్లో ఏదో తెలియని నైరాశ్యం. నాలుగైదు రోజుల పాటు నడి సంద్రంలో వేటాడినా కూలి డబ్బులు కూడా దక్కక డీలా పడేవారు. రెండు నెలల నుంచి ఈ పరిస్థితి మారింది. సముద్రంలో వల విసిరితే చాలు నిండా రొయ్యల సంపద వచ్చిపడుతోంది. వేటకు వెళ్తున్న మత్స్యకారులు రెండు రోజులకే బోట్లను రొయ్యలతో నింపుకుని తీరం బాట పడుతున్నారు. ఆ వెంటనే వేటకు సిద్ధమైపోతున్నారు.మూడేళ్లుగా వరుస తుఫాన్లతో సముద్రంలో వేట సక్రమంగా సాగక డీలాపడిన తీరప్రాంత మత్స్యకారులు ఇప్పుడు ఆనంద డోలికల్లో తేలియాడుతున్నారు.రొయ్యల వేట వారికిప్పుడు పండుగ వాతావరణం తెచ్చింది. ఈ ఏడాది రెండు నెలలుగా వేట బాగా కలిసి వస్తోంది. కోనమ్.. సందువాలు.. మొయ్య.. పండు చేపలకే పరిమితమైన సముద్రపు వేట కాస్తా ఇప్పుడు రొయ్యలు పుష్కలంగా పడుతుండటంతో మత్స్యకారుల పంట పండుతోంది. సాధారణంగా ఆక్వా సాగులో 40 నుంచి 25 కౌంట్ సైజు రొయ్యల్ని చూడాలంటే రైతులకు ఎంతో కష్టంగా ఉంటుంది. అది కూడా బాగా ఖర్చుతో కూడుకున్న పని. అయితే, ఇటీవల సముద్రంలో 20 కౌంట్ రొయ్యలు కూడా పడుతుండటంతో మత్స్యకారుల ఆనందం అవధులు దాటింది. వల వేస్తే చాలు నిండా రొయ్యలే వస్తుండటంతో సముద్రంలో కనీసం నాలుగైదు రోజుల పాటు వేట చేసే మత్స్యకారులు ఇప్పుడు రెండు రోజులకే ఇళ్లకు చేరుతున్నారు. బాపట్ల మండలంలోని అడవి పల్లెపాలెం, కృపానగర్, దాన్వాయ్‌పేట, ఓడరేవు ప్రాంతాల్లో రొయ్యల వేట వేగవంతంగా సాగుతోంది. ఈ ప్రాంతంలో 3 వేల మత్స్యకార కుటుంబాలు ఉండగా.. వేటకు వెళ్లే బోట్లు 800 వరకు ఉన్నాయి. చేపల వేటకు ఉపయోగించే వలలు కాకుండా రొయ్యలకు డిస్కో వలలను ఉపయోగించటం వలన రొయ్యల వేట సంతృప్తికరంగా ఉంటోందని మత్స్యకారులు చెబుతున్నారు. ఒక్కొక్క బోటులో 8 నుంచి 10 మంది వేటకు వెళ్తున్నారు. ఎక్కువగా వనామీ, టైగర్ రొయ్యలు వలలకు చిక్కుతున్నాయి. 400 కేజీల వనామీ రొయ్యలు పడితే వాటిలో 40 నుంచి 50 కేజీలు టైగర్ రొయ్యలు పడుతున్నాయి. అదికూడా 20 నుంచి 40లో కౌంట్ ఉంటున్నాయి. ప్రస్తుతం మార్కెట్‌లో వనామీ 40 కౌంట్ రొయ్యల ధర రూ.480 నుంచి 500 ఉండగా.. టైగర్ రొయ్య 20 కౌంట్ ధర రూ.500 నుంచి రూ.600 వరకు పలుకుతోంది.

## అగ్రెస్సివ్ గా అదితి

విజయనగరం, సెప్టెంబర్ 18, (న్యూస్ పల్స్)జయనగరం మహారాజు పూసపాటి వారసుడు అశోక్ గజపతిరాజు ఆశలన్నీ ఇపుడు కుమార్తె మీదనే ఉన్నాయి. అశోక్ రాజకీయం భవిష్యత్తు అంతా కూడా ఇపుడు అదితి గజపతిరాజు మీదనే ఆధారపడ్డాయని అంటున్నారు. అన్న కూతురు సంచయిత గజపతిరాజు రెండేళ్ల కాలంలో జనాలలో బాగానే ఫోకస్ అయ్యారు. ఆమె దూకుడు తో కూడిన పాలిటిక్స్ చేయడంలో దిట్ట అని నిరూపించుకున్నారు. సొంతంగానే ఆమె చక్రం తిప్పారు. బీజేపీలో చేరిన ఆమె వైసీపీ ద్వారా మాన్సాస్ ట్రస్ట్ చైర్ పర్సన్ పదవిని పొందడం అంటే ఆషామాషీ వ్యవహారం కాదు. ఇక తన మీద అప్పట్లో వచ్చిన ప్రతీ విమర్శకు ధీటైన జవాబు ఇస్తూ తాను ఎక్కడా తగ్గనని నిరూపించుకున్నారు.ఇక అదితి గజపతిరాజు అయితే నెమ్మదితనానికి పెట్టింది పేరు అంటారు. ఆమె తండ్రి అడుగు జాడలలోనే ఉంటూ రాజకీయాలు చేస్తూ వచ్చారు. తండ్రి చాటు బిడ్డగానే గుర్తింపు పొందారు. అదితి గజపతిరాజు స్వయంగా ఎంతవరకూ పోరాడగలరు అన్నది ఇప్పటిదాకా ఎవరికీ తెలియలేదు. ఇక ఆమె దూకుడు రాజకీయాలకు దూరం అని చెబుతారు. చూడబోతే కాలం అలా లేదు. రాజకీయాల్లో ఫోకస్ ఎపుడూ రేసులో దూసుకొచ్చేవారి మీదనే ఉంటుంది. తప్పో ఒప్పో అన్నది పక్కన పెడితే జనం కూడా అలాంటి వారికే అట్రాక్ట్ అవుతున్నారు.తన తండ్రి అశోక్ ని అన్నేసి మాటలు పెదనాన్న కుమార్తె అంటూంటే అదితి గజపతిరాజు ఆనాడు గట్టిగా బదులివ్వలేకపోయారు. అశోక్ నేరుగా వచ్చి కౌంటర్లు ఇవ్వాల్సి వచ్చేది. అదే అదితి గజపతిరాజు కూడా అగ్రెస్సివ్ గా ఉంటే కచ్చితంగా సంచయితకు అడ్డుకట్ట మొదట్లోనే పడేది అన్న చర్చ అయితే పూసపాటి వారి అభిమానులలో ఉంది. అశోక్ వరకూ ఓకే కానీ అదితి తండ్రి వారసత్వాన్ని కొనసాగించగలదా అన్నదే చర్చగా ఉంది. ఏడు పదుల వయసులో ఉన్న అశోక్ తరువాత మాన్సాస్ ట్రస్ట్ వ్యవహారాలు, ఆధిపత్యం మీద మరో మారు యుద్ధం రావడం ఖాయమే అంటున్నారు. అలాగే ఇక మీదట అనునిత్యం సంచయితతో పోటా పోటీగానే అదితి గజపతిరాజు ఉండాల్సి వస్తుందని కూడా విశ్లేషిస్తున్నారు.పూసపాటి తరంలో ఆనంద్ అశోక్ ల తరం తరువాత అదితి గజపతిరాజు, సంచయితల తరం వచ్చేసినట్లే. ఇంతలా పాపులారిటీ తెచ్చుకున్న సంచయిత 2024 ఎన్నికల బరిలో కచ్చితంగా నిలబడడం ఖాయం. ఆమెను వైసీపీ రంగంలోకి దింపుతుందని కూడా అంటున్నారు. మరి ఆమెని ఢీ కొట్టాలి అంటే అదితి గజపతిరాజు ఇప్పటి నుంచే పొలిటికల్ గా వేగం పెంచాలని కూడా అంటున్నారు. అశోక్ కి వెన్నుదన్నుగా ఉంటూ ఆయన మార్క్ పాలిటిక్స్ కి తానే సిసలైన వారసురాలిని అని అదితి గజపతిరాజు నిరూపించుకోవాలి. నిజంగా ఇది చాలా కష్టమైన వ్యవహారమే. కానీ ఇపుడు అనివార్యం. అందుకే అశోక్ శిబిరంలో అదితి గజపతిరాజు భవిషత్తు మీదనే విస్తృతమైన చర్చ సాగుతోందిట.

## వైసీపీలో ఉప్పు అందిస్తున్నదెవరు...

విశాఖపట్టణం, సెప్టెంబర్ 18, (న్యూస్ పల్స్) దేశంలో సీబీఐ ఉంది. రాష్ట్రాలలో పోలీస్ యంత్రాంగం ఉంది. అంతే కాకుండా సీఐడీ విభాగం కూడా ఉంది. ఇలా అనేక దర్యాప్తు ఏజెన్సీలు ఉండగా బాధిత జనం వేటికీ తమ గోడు చెప్పుకోకుండా నేరుగా ఒక ఎంపీకి ఫిర్యాదులు చేస్తున్నారు అంటే అది ఆశ్చర్యమే. దానికి మించి ఆయన ఒక్కరే పవర్ ఫుల్ అని భావిస్తున్నారా అన్న డౌట్లూ వస్తాయి. ఆయన ఎవరో కాదు వైసీపీ రెబెల్ ఎంపీ రఘురామ కృష్ణరాజు. ఆయన తాజాగా మాట్లాడుతూ విశాఖకు సంబంధించిన అన్ని విషయాలూ తనకు తెలుసు అన్నారు. అంతవరకూ బాగానే ఉంది. అక్కడ జరుగుతున్న భూ కబ్జాలు, అవినీతి, అక్రమాల మీద కూడా తనకు పెద్ద ఎత్తున ఫిర్యాదులు వస్తున్నాయని చెప్పారు. ఇక్కడే ఎవరైనా విస్తుపోవాల్సిన విషయం ఉంది.రఘురామ కృష్ణరాజు అంటే జగన్ కి పక్కా యాంటీ అని అందరికీ తెలుసు. ఇక ఆయన తెల్లారిలేస్తే ఢిల్లీ నుంచి మీడియా మీటింగులు పెట్టి మరీ వైసీపీ సర్కార్ ని, జగన్ ని బాగా విమర్శిస్తారని కూడా తెలుసు. అందుకేనా ఆయన ద్వారా ఇలాంటి ఆరోపణలు చేయించాలని ఫిర్యాదులు చేస్తున్నారు అన్నదే ఇక్కడ ప్రశ్న. మరి తమ చేతికి మట్టి అంటకుండా వైసీపీ నుంచే నెగ్గిన ఎంపీ రఘురామ కృష్ణరాజు ద్వారా ఆరోపణలు చేయిస్తే బలం చేకూరుతుందని ఏ రాజకీయం చెప్పిందో కానీ ఆ రాజకీయ నేతలే రఘురామకు ఫిర్యాదులు చేస్తున్నారు అనుకోవాలి. లేకపోతే ఎక్కడో ఢిల్లీలో ఉన్న రఘురామ కృష్ణరాజుకు విశాఖ గల్లీ విషయాలు ఎలా తెలుస్తాయి అన్నదే కదా చర్చ.ఇక్కడ మరో విషయం కూడా వుంది. రఘురామ కృష్ణరాజుకు అందరూ మిత్రులే అన్నట్లుగా పరిస్థితి ఉంది. వైసీపీలో కూడా విజయసాయిరెడ్డి అంటే పడని వారు కూడా ఆయనకు ఫిర్యాదు చేసినా చేస్తారు అంటున్నారు. ఇక తెలుగుదేశం అయితే సరేసరి. రఘురాముణ్ణి భుజానా మోస్తోందని ప్రచారం ఉంది. ఇతర ప్రతిపక్షాలు కూడా రఘురామ కృష్ణరాజుని విషయంలో సాఫ్ట్ గానే ఉంటున్నాయి. కాబట్టి తాము గల్లీలో ఎంత అరచి గీ పెట్టినా ఫోకస్ కానీ ఇష్యూస్ ఏమైనా ఉంటే వాటిని రఘురామ కృష్ణరాజు నోటి ద్వారా ఒకటికి పదిసార్లు చెప్పిస్తున్నారు అంటున్నారు. దాంతోనే తనకు విశాఖ మీద ప్రతీ రోజూ పెద్ద ఎత్తున ఆరోపణలు వస్తున్నాయని రఘురామ కృష్ణరాజు చెప్పగలుగుతున్నారు.రఘురామ కృష్ణరాజు ప్రతీ రోజూ ప్రెస్ మీట్ పెట్టి జగన్ సర్కార్ మీద బండలు వేస్తూంటారు. ఆయనకు ఎక్కడ నుంచి సమాచారం వస్తోంది అన్నది కూడా ఆలోచించాల్సిందే. అయితే ఏపీలో వైసీపీని గట్టిగా ఢీ కొడుతున్న విపక్షాలే ఉప్పు అందిస్తున్నాయని చెబుతున్నారు. ఇక విజయసాయిరెడ్డి విశాఖలో వేలాది ఎకరాలను చెరపట్టారని రఘురామ కృష్ణరాజు ఆరోపిస్తున్నారు

## బిల్లులకు చెల్లులు

విజయవాడ, సెప్టెంబర్ 18, (న్యూస్ పల్స్)ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా కాంట్రాక్టర్లు వారి జండా అజెండా ఆ పార్టీ దే అన్నట్లు వ్యవహారం సాగిస్తారు. తమకు పని దొరికితే చాలు అనుకుంటారు. కోట్ల రూపాయల కాంట్రాక్ట్ ల కోసమే నేతల చుట్టూ అధికారుల చుట్టూ వారు ప్రదిక్షిణలు చేయడం రివాజు. అయితే జగన్ సర్కార్ వచ్చాక వీరి సీన్ పూర్తి గా రివర్స్ అయిపొయింది. కాంట్రాక్టర్లే కాదు పార్టీ నేతల ముసుగు వేసుకుని నామినేషన్ పనులు చేసుకుందామనుకున్న వారి పుట్టి ఇప్పుడు నిండా మునిగి పోయింది. ఎందుకంటే జగన్ సంక్షేమ కార్యక్రమాల దెబ్బకు అభివృద్ధి అటకెక్కేసింది. ఏపీ ఖజానాలో చిల్లర లేకపోవడంతో ఇప్పుడు వారు వీరు తేడా లేదు రాష్ట్రం లో ఏ మూల పని చేసిన వారైనా బిల్లులు రాక ఘొల్లుమంటున్నారు.ఏపీ లో కొత్త ప్రభుత్వం రాగానే కాంట్రాక్టర్లు సంబర పడ్డారు. టిడిపి హయాంలో పెండింగ్ లో ఉన్న పనుల బిల్లులు జగన్ ప్రభుత్వం క్లియర్ చేసి తమను ఒడ్డున పడేస్తుందని ఆశ పడ్డారు. అయితే సర్కార్ ఆ పని చేయలేదు సరికదా పాత ప్రభుత్వం చేసిన పనులపై విచారణలు మొదలు పెట్టింది. దాంతో తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక వివిధ శాఖల్లో కాంట్రాక్టర్లు గా నమోదు అయిన వారు కోర్టు కు ఎక్కి తాము ఖర్చు చేసిన దాంట్లో కొంత రాబట్టుకోగలిగారు.వీరి సంగతి పక్కన పెడితే వైసిపి లో ఉంటూ కార్పొరేషన్లు, మునిసిపాలిటీ, పంచాయితీల్లో నామినేషన్లపై పలువురు కోట్లాది రూపాయల పనులు చేసేసారు. గ్రామ పంచాయితీ భవనాలు, రైతు భరోసా కేంద్రాలు, నాడు నేడు పేరిట స్కూల్ భవనాలను, రోడ్లు డ్రైన్లు గ్రామాల్లో కట్టిపాడేశారు. అయితే ఈ బిల్లులు లకు చిల్లులు పడ్డాయి. ఆర్ధిక కష్టాల్లో ఉన్న జగన్ సర్కార్ వీరికి మొండి చెయ్యి చూపింది. సొమ్ములున్న మునిసిపాలిటీలు పంచాయితీల్లో ఎంతోకొంత చెల్లింపులు జరిగినా ఖజానా ఖాళీ అయిన వాటిల్లో పనులు చేసిన వారి పరిస్థితి దిక్కుమొక్కు లేకుండా పోయింది. వీరు అటు కోర్టు గుమ్మం తొక్కలేక ఇటు ఎమ్యెల్యేలు, ఎంపీ లు మంత్రుల చుట్టూ అధికారుల చుట్టూ తిరగలేక నానా అగచాట్లు పడుతున్నారు.మా ప్రభుత్వం వచ్చింది ఇక దుమ్ములేచేలా పనులు చేసుకుని నాలుగు పైసలు సంపాదిస్తాం కదా అనుకుంటే వీరికి మొదటికే మోసం వచ్చేసింది. అందుకే తాజాగా ఏపీ సర్కార్ రోడ్ల నిర్మాణం, మరమ్మత్తులు డ్రైన్లు వంటి వాటికి టెండర్లు పిలిచినా మాకొద్దు బాబోయి అనే పరిస్థితి ప్రస్తుతం నెలకొంది. మరోపక్క కేంద్రం నుంచి రావాలిసిన నిధుల్లో కోతలు, జగన్ సంక్షేమ పథకాల అమల్లో వెనక్కి తగ్గక పోవడం, కరోనా ఆర్ధిక స్థితి తల్లక్రిందులు కావడం తో ఈ దుస్థితి నుంచి రాష్ట్రం ఎప్పుడు బయటపడుతుందో వేచి చూడాలి.

## అమల్లోకి అటెండన్స్ యాప్

అనంతపురం, సెప్టెంబర్ 18, (న్యూస్ పల్స్)విద్యార్థి క్షేమ సమాచారాలు తెలుసుకోవడంతో పాటు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. విద్యార్థులను పర్యవేక్షించేందుకు ప్రధానోపాధ్యాయులతో పాటు కొత్తగా వలంటీర్లకు బాధ్యతలు అప్పగించింది. ఇందుకోసం రోజూ విద్యార్థి హాజరును నమోదు చేసేందుకు దేశంలో ఎక్కడా లేని విధంగా 'స్టూడెంట్ అటెండెన్స్ యాప్'ను ప్రవేశపెట్టింది. ఈ యాప్‌లో విద్యార్థి హాజరును రోజూ నమోదు చేస్తారు. ఉదయం 11 గంటలకు జిల్లాలోని అన్ని పాఠశాలల విద్యార్థుల హాజరు వివరాలు డీఈఓ కార్యాలయానికి చేరతాయి.జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలలు 5,129 ఉండగా.. 6,06,780 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. విద్యార్థులంతా క్రమం తప్పకుండా స్కూల్‌కు హాజరయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. విద్యార్థులు పాఠశాలకు హాజరై.. అభ్యసన ప్రక్రియలో పాల్గొంటున్నారా?... లేదా అని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షించాల్సి ఉంటుంది. ఏ విద్యార్థి అయినా వరుసగా మూడు రోజులు పాఠశాలకు వెళ్లకపోతే... విద్యార్థి ఉంటున్న ప్రాంతంలోని వలంటీరుకు సమాచారం వెళ్తుంది. దీంతో వలంటీర్ విద్యార్థి ఇంటికి వెళ్లి ఆరా తీస్తారు. అనారోగ్యంతో బాధపడుతుంటే వెంటనే సమీపంలోని ఆస్పత్రికి సమాచారం పంపుతారు.ఇతరత్రా కారణాలతో పాఠశాలకు గైర్హాజరైతే తల్లిదండ్రులకు సమాచారం చేరవేస్తారు. గతంలో ప్రభుత్వ పాఠశాలల్లోనే హాజరు నమోదుపై దృష్టి సారించేవారు. ఇక నుంచి ప్రైవేట్ పాఠశాలల నిర్వాహకులు కూడా విద్యార్థుల హాజరును 'స్టూడెంట్ అటెండెన్స్ యాప్'లో తప్పనిసరిగా నమోదు చేయాలని ప్రభుత్వం ఇప్పటికే ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు ఏడాదిలో 70 శాతం హాజరు లేకపోతే 'అమ్మఒడి ' పథకం కూడా వర్తించదని తేల్చిచెప్పింది. దీంతో ఇటు ప్రభుత్వ, అటు ప్రైవేటు పాఠశాలల్లోని విద్యార్థుల హాజరును తప్పకుండా యాప్‌లో నమోదు చేయాల్సిన పరిస్థితి నెలకొంది.

## రహదారులే... ఎయిర్ పోర్టులు

ఒంగోలు, సెప్టెంబర్ 18,(న్యూస్ పల్స్)ఎయిర్ పోర్టులు లేనిచోట్ల విమానాల ల్యాండింగ్ కోసం జాతీయ, రాష్ట్రీయ రహదారుల్లో రన్‌వే (ఎయిర్ స్ట్రిప్)లను కేంద్ర ప్రభుత్వం నిర్మిస్తోంది. దేశవ్యాప్తంగా 13 చోట్ల వీటిని నిర్మించనుండగా.. మన రాష్ట్రంలోని ప్రకాశం జిల్లాలో రెండుచోట్ల నిర్మిస్తున్నారు. ప్రకాశం జిల్లా కొరిశపాడు?రేణింగవరం వద్ద ఒకటి, సింగరాయకొండలోని కలికివాయ?సింగరాయకొండ అండర్ పాస్ వరకు మరొకటి ఏర్పాటవుతున్నాయి. జాతీయ రహదారిలో ఈ రన్‌వేలపై విమానాలు దిగే సమయంలో వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా నిర్మాణాలు చేపడతారు. సిమెంట్‌తో నిర్మించే రన్‌వేకు రెండు వైపులా రెండు గేట్లు ఉంటాయి. ఒక ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ టవర్‌ను ఏర్పాటు చేస్తున్నారు. కొరిశపాడు?రేణింగవరం వరకు రూ.23.77 కోట్లతో 5 కి.మీ. పొడవు, 60 మీటర్ల వెడల్పుతో ఒకేసారి 4 విమానాలు ల్యాండ్ అయ్యే విధంగా ఎయిర్ స్ట్రిప్ నిర్మిస్తున్నారు. కలికివాయ?సింగరాయకొండ మధ్య విమానాల అత్యవసర ల్యాండింగ్ కోసం రూ.52 కోట్లతో 3.60 కిలోమీటర్ల మేర ఎయిర్ స్ట్రిప్ నిర్మించనున్నారు. 33 మీటర్ల వెడల్పున కాంక్రీట్‌తో రన్‌వే, రెండువైపులా 12.50 మీటర్ల వెడల్పున గ్రావెల్ రోడ్డు, రోడ్డుకు ఇరువైపులా మీటరు వెడల్పున డ్రైనేజీ నిర్మాణం చేపడతారు. రన్‌వేకు 150 మీటర్ల దూరంలో ఏటీసీ భవనం నిర్మిస్తారు. ప్రస్తుతం రన్‌వేకు సంబంధించి కాంక్రీట్ రోడ్డు నిర్మాణం దాదాపు పూర్తి కావస్తోంది. ఇరువైపులా డ్రైనేజీ, గ్రావెల్ రోడ్డు నిర్మాణం పూర్తయింది. కందుకూరు ఫ్లైఓవర్ వద్ద కల్వర్టు నిర్మాణం పూర్తి కాగా, కలికవాయ ఫ్లైఓవర్ వద్ద బ్రిడ్జి నిర్మాణ దశలో ఉంది.

## మస్కట్ లో వివాహిత ఆత్మహత్య

### హత్య అని ఆరోపిస్తున్న కుటుంబ సభ్యులు

విజయవాడ సెప్టెంబర్ 18,(న్యూస్ పల్స్బెజవాడ లో దారుణం జరిగింది. మస్కట్ లో వుంటున్న ఉషారాణి ఊరి వేసుకుని మృతి చెందింది. ఆమె కుటుంబసభ్యులు మాత్రం అల్లుడు హత్య చేసి.. ఆత్మహత్య గా చిత్రికరిస్తున్నారని అరోపిస్తున్ఆరు. శుక్రవారం రాత్రి ఉషారాణి మృతదేహాన్ని మస్కట్ నుండి విజయవాడకు తెచ్చారు. మృతిరాలి అత్తింటివారు మృతదేహం ను చూపించేందుకు నిరాకరిస్తున్నారు. నిన్నటి నుండి మృతదేహం చూసేందుకు విజయవాడ ఆటోనగర్ లోని అత్తింటివారి వద్ద మృతిరాలి తల్లిదండ్రులు, బంధువులు వేచిచూసారు. ఖమ్మం జిల్లా వైరాకు చెందిన ఉషారాణికు , విజయవాడకు చెందిన యల్ల భాస్కర్ కు ఆరు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది.

## రాయపాటికి ఈ సారి రెండు...



గుంటూరు, సెప్టెంబర్ 18, (న్యూస్ పల్స్)తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు పై వత్తిడి పెరుగుతోంది. వచ్చే ఎన్నికలలో గెలుపోటములు ఎలా ఉన్నా సీనియర్ నేతలు మాత్రం చంద్రబాబును ఇబ్బంది పెట్టే పరిస్థితులే కన్పిస్తున్నాయి. అధికార పార్టీపై ఉన్న వ్యతిరేకత తమను వచ్చే ఎన్నికలలో గట్టెక్కిస్తుందని చంద్రబాబు గట్టిగా విశ్వసిస్తున్నారు. అందుకే నేతలను యాక్టివ్ చేయడంతో పాటు, పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నాలు మొదలు పెట్టారు. అయితే సీనియర్ నేతలు మాత్రం షరతులు విధిస్తుండటం చంద్రబాబును ఇరకాటంలో పడేయడం ఖాయమని చెప్పక తప్పదు.సీనియర్ నేత రాయపాటి సాంబశివరావుది నిలకడలేని మనస్తత్వం. ఆయన ఎప్పుడు ఎలా మాట్లాడతారో ఆయనకే తెలియదు. ఒకసారి పార్టీని పొగుడుతారు. మరొకసారి తెగ విమర్శలూ చేస్తారు. సీనియర్ నేత అయిన ఆయన మాటలకు విలువ ఉండటంతో పార్టీ కూడా కొంత ఆయన పట్ల జాగ్రత్త వహించాల్సి ఉంటుంది. తాజాగా రాయపాటి సాంబశివరావు చంద్రబాబును కలిశారు. చంద్రబాబు అపాయింట్ మెంట్ ఇప్పుడు ఈజీ కావడంతో ఎవరికైనా సులువుగానే దొరుకుతుంది. దీంతో రాయపాటి చంద్రబాబును కలిసి తన మనసులో మాటలను చెప్పుకోగలిగారుఅయితే రాయపాటి సాంబశివరావు వచ్చే ఎన్నికల్లో తమ కుటుంబానికి రెండు టిక్కెట్లు కావాలని కోరారు. తన కుమారుడికి సత్తెనపల్లి టిక్కెట్ తో పాటు కుమార్తెకు గుంటూరు పశ్చిమ నియోజకవర్గం లేదా నరసరావుపేట పార్లమెంటు టిక్కెట్ ఇవ్వాలని కోరారు. చంద్రబాబు సమాధానం ఏం చెప్పారో తెలియదు కాని, రాయపాటి కోరిక తీర్చుకుంటే రచ్చ రచ్చ అవ్వడం ఖాయమన్నది రాజకీయ విశ్లేషకుల అంచనా.అసలే కమ్మ సామాజికవర్గం ముద్ర పడిన టీడీపీకి రాయపాటి సాంబశివరావు లాంటి నేతల డిమాండ్ల కారణంగా మరింత ఇబ్బందులు తలెత్తుతాయి. రెండు టిక్కెట్లలో ఏ ఒక్కటి ఇవ్వకపోయినా రాయపాటి సాంబశివరావు పార్టీ మీద, లేకుంటే చంద్రబాబు పైన కూడా శివాలెత్తే అవకాశాలున్నాయన్నది వాస్తవం. రెండు టిక్కెట్లు ఇచ్చే అవకాశాలు చాలా తక్కువ. ఇలా ఎన్నికలు దగ్గరపడే కొద్దీ సీనియర్ నేతల డిమాండ్లు చంద్రబాబు ను రాజకీయంగా ఇబ్బంది పెట్టనున్నాయి

## జోగి హడావిడితో టీడీపీకి సింపతి

విజయవాడ, సెప్టెంబర్ 18, (న్యూస్ పల్స్)రాజకీయాల్లో సానుభూతి బాగా పనిచేస్తుంది. ప్రధానంగా తెలుగు ప్రాంతాల్లో అయ్యో అని ఓటేసేవారే ఎక్కువగా ఉంటారు. ఇప్పుడు 70ఏళ్ల వయసు దాటిన చంద్రబాబుకు సానుభూతిని వైసీపీ నేతలే తెప్పించి ఆయనను బలోపేతం చేస్తున్నారు. వైసీపీ ఎమ్మెల్యే జోగి రమేష్ చేసిన నిర్వాకానికి చంద్రబాబు కు బోలెడంత సింపతీ వచ్చింది. చంద్రబాబు నివాసం ముట్టడికి జోగిరమేష్ పిలుపు ఇవ్వాల్సిన అవసరం ఏమొచ్చింది?అయ్యన్న పాత్రుడు జగన్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. చెత్త పాలన అన్నారు. అనరాని మాటలు అన్నారు. కానీ అయ్యన్న పాత్రుడు అన్న కామెంట్స్ కు లభించని మైలేజీ జోగి రమేష్ దూకుడుతో చేసిన వ్యవహారంలో లభించినట్లయింది. చంద్రబాబు జనంలోకి రావడం మానుకున్నారు. ఆయన కుమారుడు లోకేష్ ను పంపుతున్నారు. ఆయన ఉండవల్లి లోకి కరకట్ట మీద ఉన్న నివాసానికే పరిమితమయ్యారు. జూమ్ మీటింగ్ లు, టెలికాన్ఫరెన్స్ లతోనే సరిపెడుతున్నారు.పార్టీలో విభేదాలను పరిష్కరించడానికే చంద్రబాబుకు సమయం సరిపోతుంది. అలాంటి చంద్రబాబు జనంలోకి రాకుండానే మేలు చేకూర్చారు జోగి రమేష్. అయ్యన్న పాత్రుడు చేసిన వ్యాఖ్యలకు చంద్రబాబు క్షమాపణ చెప్పాలన్నారు. చంద్రబాబు ఇంటి వద్ద నిరసన తెలియజేయడానికే జోగి రమేష్ వెళ్లారు. కానీ అక్కడ టీడీపీ శ్రేణులు ఉండటంతో బాహాబాహీ తలపడ్డారు. రాళ్లు రువ్వుకున్నారు. ఈ దాడిలో జోగి రమేష్ కారు అద్దం ధ్వంసమయినా హైలెట్ అయింది టీడీపీ నేతలే.చంద్రబాబును చంపేసేందుకే జోగి రమేష్ వచ్చారని టీడీపీ? నేతలు ఆరోపిస్తున్నారు. నిజానికి ఉండవల్లి కరకట్ట నివాసానికి చేరుకోవాలంటే రోడ్డు మీద కిలోమీటరుపైగానే నడచి చంద్రబాబు ఇంటికి వెళ్లాల్సి ఉంటుంది. చంద్రబాబుకు జడ్ ప్లస్ కేటగిరి భద్రత ఉండటంతో కిలోమీటరు ముందే ఎవరినైనా ఆపేస్తారు. చంద్రబాబు నివాసానికి దూరంగా జరిగిన వ్యవహారాన్ని టీడీపీ తెలివిగా తమకు అనుకూలంగా మలుచుకోగలిగింది. జోగి రమేష్ తన మంత్రి పదవి కోసమే బాబు నివాసం ముట్టడికి వెళ్లారంటున్నారు. దీంతో అది కూడా నెరవేరే అవకాశం కన్పించడం లేదు.

## అక్టోబరు 7వ తేదీ నుంచి 15వ తేదీ వరకు శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు

తిరుమల సెప్టెంబర్ 18, (న్యూస్ పల్స్)అక్టోబరు 7వ తేదీ నుంచి 15వ తేదీ వరకు తిరుమల శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి.ఈ సారి ఏకాంతంగా శ్రీవారి ఆలయంలో నిర్వహించాలని టీటీడీ నిర్ణయించింది. 7వ తేదీ ధ్వజారోహణంతో స్వామివారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం అవుతాయి. ఆదే రాత్రి పెద్దశేషవాహనం, 8వ తేదీ ఉదయం చిన్నశేషవాహనం, రాత్రి హంస వాహనం, 9వ తేదీ ఉదయం సింహవాహనం, రాత్రి ముత్యపు పందిరి వాహనం, 10వ తేదీ ఉదయం కల్పవృక్ష వాహనం, రాత్రి సర్వభూపాల వాహనం, 11వ తేదీ ఉదయం మోహిని అవతారం, రాత్రి గరుడ సేవ, 12వ తేదీ ఉదయం హనుమంత వాహనం, సాయంత్రం స్వర్ణరథం బదులుగా సర్వభూపాల వాహనం, రాత్రి గజవాహనం, 13వ తేదీ ఉదయం సూర్యప్రభ వాహనం, రాత్రి చంద్రప్రభ వాహనం, 14వ తేదీ ఉదయం రథం బదులుగా సర్వభూపాల వాహనం,రాత్రి అశ్వవాహనం, 15న ఉదయం చక్రస్నానం, రాత్రి ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి

## జంబో పాలకమండలి హిందుమతంపై దాడి

**బిజెపి అధికార ప్రతినిధి భాను ప్రకాష్ రెడ్డి**

తిరుమల సెప్టెంబర్ 18, (న్యూస్ పల్స్)81 మందితో సీఎం జగన్ పాలకమండలిని నియమించడం దురదృష్టకరమని బీజేపి అధికార ప్రతినిధి భానుప్రకాష్ రెడ్డి విమర్శించారు. శనివారం అయన మీడియాతో మాట్లాడారు. 81మందితో పాలకమండలి సమావేశం నిర్వహించాలంటే, అన్నమయ్య భవనం నుంచి ఆస్థాన మండపంకు మార్చాలి. 50 మందికి సమావేశంలో పాల్గొనే అవకాశం లేక పోతే, వారు దర్శనాలు చెయ్యించడానికి నియమించారా? మల్లాడి కృష్ణరావు మాటలు అదుపులో పెట్టుకోవాలి.

# వైకాపా నేతలు క్షమాపణ చేప్పాలి

విజయవాడ సెప్టెంబర్ 18, (న్యూస్ పల్స్) ఏపీలో అరాచక పాలన రాజ్యమేలుతోంది. ఒక్క చాన్స్ ఇస్తే కులం, మతం , ప్రాంతం అనే తేడా లేకుండా ఎవరిపైన అయినా దాడి చేస్తాం, హత్యాప్రయత్నం చేస్తామనే విధంగా వైసీపీ ప్రభుత్వ తీరుందని టీడీపీ నేత పంచుమర్తి అనురాధ అన్నారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు ఇంటిపైకి కిరాయి గూండా జోగి రమేష్ ...వైసీపీ రౌడీ మూకను వేసుకెళ్లి ఎంత రాద్ధాంతం చేశారో రాష్ట్ర ప్రజలంతా చూశారు. పెడన నియోజకవర్గంలో అభివృద్ధిని జోగి రమేష్ గాలికొదిలేశారు. పంచాయతీ ఎన్నికల్లో వైసీపీకి ఓటేయకపోతే ప్రభుత్వ పథకాలను రద్దు చేస్తామంటూ ఓటర్లను జోగి రమేష్ బెదిరించింది వాస్తవం కాదా? ఇదే ఘటనపై హైకోర్టు చివాట్లు పెట్టినా జోగి రమేష్ కు బుద్ధి రాలేదు. జోగి రమేష్ ను ఎమ్మెల్యేగా గెలిపించినందుకు పెడన ప్రజలు అలో లక్ష్మణ అంటూ చింతిస్తున్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయకపోగా స్థానిక ప్రజలను దందాల పేరుతో వేధింపులకు గురిచేస్తున్నారు. ల్యాండ్ , శాండ్, మైన్ మొదలు చెరువుల కబ్జా, కళంకారీ వసుళ్ల వరకూ జోగి రమేష్ చేయని దందాల్లేవ్ . కమిషన్లు ఇవ్వకపోతే జైల్లో పెడతామంటూ పెడన నియోజవర్గాన్ని జోగి రమేష్ పీక్కుతింటున్నాడు. జోగి రమేష్ ఆగడాలపై మాకు కుప్పలతెప్పలుగా ఫోన్లు వస్తున్నాయి. భీమవరానికి చెందిన శ్రీనివాస రెడ్డికి పెడనలో ఏం పని? శ్రీనివాస రెడ్డి, కొల్లాటి గంగాధర్ , మల్లిశెట్టి రాజాలు జోగి రమేష్ కు బినామీలు. నియోజకవర్గంలో వీరంతా ప్రజలను బెదిరించి ఎమ్మెల్యేకు వసూళ్లు చేసిపెడుతున్నారు. పిఏగా వ్యవహరించే మోయిషీ బాబు చేయని దందా లేదు. లక్షలకు లక్షలు కమిషన్లు వసూలు చేస్తాడు. జనాన్ని బెదిరించి పీక్కుతింటున్నారు. పాలడుగు ప్రసాద్ ఎవరో జోగి రమేష్ సమాధాం చెప్పాలి. ఇతడు దేవినేని ఉమాపై దాడి సమయంలోనూ ఉన్నాడు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించి రాష్ట్రానికి మైక్రోసాఫ్ట్ ను పరిచయం చేసిన వ్యక్తి పైన దాడి చేస్తారా? మీ నేతలా మటన్ షాపులు పెట్టడం, సినిమా టికెట్లు ఆన్ లైన్ పెట్టడం కాదు చేయాల్సింది. కిరాయి రౌడీలను తీసుకొచ్చి రాష్ట్రాన్ని బీహార్ లా తయారు చేస్తున్నారు. జోగి రమేష్ కడుపుకు తినేది అన్నమా లేక గడ్డా? చంద్రబాబు సామాజిక వర్గమంటూ జోగి రమేష్ అసత్యాలు మాట్లడుతున్నాడు. మీరు బీసీల అభివృద్ధి గురించి ఆలోచిస్తే చంద్రబాబు గారు తెచ్చిన ఆదరణ పథకం ఎందుకు రద్దు చేశారు? దీనిపై ముఖ్యమంత్రిని ఎందుకు ప్రశ్నించరు? 30 నుంచి 40 శాతం బీసీ కార్మికులు ఉపయోగించుకున్న అన్న క్యాంటీన్లను ఎందుకు రద్దు చేశారు? బీసీలకు విదేశీ విద్య అందకుండా చేయడంపై ఎందుకు ప్రశ్నించరు? బీసీ ఎమ్మెల్యే అయ్యుండీ కళ్ల ముందే బీసీలకు అన్యాయం జరుగుతుంటే కళ్లప్పగించి చూస్తున్నారు. రాజధాని కోసం తమ భూములను ఇచ్చి నేడు రోడ్డున పడ్డ అమరావతి రైతుల గురించి ఎందుకు పట్టించుకోరు? మంత్రి పదవి కోసం జోగి రమేష్ ఇంతలా దిగజారడం సిగ్గుచేటు. 33 క్రిమినల్ కేసులున్న వ్యక్తిని మెప్పించేందుకు ఒక్క కేసులేని చంద్రబాబుపై దాడి చేస్తారా? జోగి రమేష్ ఆగడాలకు అంతులేకుండా పోతోంది. జెడ్ ప్లస్ కేటగిరీలో ఉన్న చంద్రబాబు గారిపై దాడి చేయడం ద్వారా ఏ సంకేతం ఇస్తున్నారు?రెండున్నరేళ్లలో చట్టం చట్టుబండలైంది. ఎక్కడ చూసినా అత్యాచారాలు, దోపిడీలు, నేరాలే. చెత్తపై పన్నులు వేసినవారిని, చెత్త రాజకీయాలు చేసే వారిని, చెత్త కూతలు కూసే వారిని చెత్త నాయకులు అనక ఏమంటారు? అయ్యన్నపాత్రుడు గారు మాట్లాడిన దాంట్లో తప్పేముంది? నేరుగా సమాధానం చెప్పలేక దుష్ట రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు.కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి కొలువైన తిరుమలను అపవిత్రం చేస్తున్నారు. టీటీడీని రాజకీయ వ్యాపార కేంద్రంగా మార్చేశారు. సీబీఐ , క్రిమినల్ కేసుల్లో ఉన్న వారిని టీటీడీ సభ్యులుగా నియమించి రాష్ట్ర ప్రతిష్టను మంటగలుపుతున్నారు. ఇదేనా పాలనంటే? జెడ్పీటీసీ ఎన్నికల్లో మెజారిటీ మాదేనని వైసీపీ నేతలంటున్నారు. మీకు మెజారిటీలు ఎలా వస్తాయో చిన్న పిల్లాడిని అడిగినా చెబుతాడు. రేపటి రోజున వైసీపీ నేతలు ప్రజల్లోకి వెళితే బడిత పూజ చేస్తారు. బీసీల కోసం, బీసీల బాగోగుల కోసమే ఏర్పడిన టీడీపీ అధినేతపై దాడి చేస్తారా? రెండున్నరేళ్లుగా బీసీలపై దాడులు జరుగుతుంటే బీసీ నేత అయిఉండీ జోగి రమేష్ ఏం చేశాడు? రౌడీ మూకను వేసుకొచ్చి కిరాయి గూండాల్లా ప్రవర్తిస్తే భయపడేందుకు ఎవరూ లేరు. గతంలో అసెంబ్లీలోనూ ముఖ్యమంత్రి మెప్పు కోసం నోటి కొచ్చినట్టు జోగి రమేష్ మాట్లాడారు. మొద్దు శీను ...జోగి రమేష్ కు తేడా ఏముంది? చంద్రబాబు ఇంటి వద్ద దాడి ఘటనపై జోగి రమేష్ , పాలడుగు ప్రసాద్, వైసీపీ గూండాలు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆమె డిమాండ్ చేసారు.

# రాష్ట్రంలో క్షీణించిన శాంతి భద్రతలు

తుగ్గలి సెప్టెంబర్ 18, (న్యూస్ పల్స్) తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు నివాసంను వైసిపి నాయకులు ముట్టడించడాన్ని తుగ్గలి మండల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు తిరుపాల్ నాయుడు మరియు ఉపాధ్యక్షులు రాంపురం వెంకటరాముడు చౌదరి తీవ్రంగా ఖండించారు.విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మాజీ మంత్రి కోడెల శివప్రసాద్ సంస్కరణ సభలో భాగంగా పార్టీ సీనియర్ నేతలు చేసిన వ్యాఖ్యలపై వైసిపి నాయకులు టీడీపీ అధినేత చంద్రబాబు నివాసాన్ని ముట్టడించడం సరైనది కాదని వారు తెలియజేశారు.రాష్ట్రంలో ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరికి ఉందని,ప్రశ్నించిన ప్రతి ఒక్కరిపై కేసులు మరియు దాడులు చేయడం మంచిదికాదని వారు తెలియజేశారు. వైసిపి నాయకులు చంద్రబాబు నివాసం ముందు బైఠాయించి,చంద్రబాబు నాయుడుకు వ్యతిరేకంగా నినాదాలు చేయడం రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించడానికి ఇదొక నిదర్శనమని వారు తెలియజేశారు. ముఖ్యమంత్రి ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చడం మానేసి,ప్రతిపక్ష నేతల పై కక్ష సాధింపు చర్యలను పూనుకుంటున్నారని వారు తెలియజేశారు.ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం జీతాలు చెల్లించలేని దీనస్థితిలో ఉందని,వైసిపి ప్రభుత్వం వలన ఆంధ్రప్రదేశ్ మొత్తం అప్పుల ఊబిలో చిక్కుకొని పోయిందని వారు తెలియజేశారు.వైయస్సార్ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యంమని అప్పులు ఫుల్ అని వారు తెలియజేశారు.వృద్ధులకు మరియు వితంతువులకు సంబంధించి పింఛన్లు తొలగించడం చాలా ఘోరం అని వారు తెలియజేశారు.వచ్చే ఎన్నికలలో ప్రజలు తగిన గుణపాఠం నేర్పుతారని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు తిరుపాల్ నాయుడు, ఉపాధ్యక్షులు వెంకట రాముడు చౌదరి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరులో సిపిఐ పాదయాత్ర

నెల్లూరు సెప్టెంబర్ 18, (న్యూస్ పల్స్) నెల్లూరులో వామపక్ష సిపిఐ నేత రామకృష్ణ పాదయాత్ర ప్రారంభం అయింది. ఆర్టీసీ నుంచి ఆత్మకూరు బస్టాండ్ వరకు భారీ ప్రదర్శన తో పాదయాత్ర కొనసాగింది. రామకృష్ణ మాట్లాడుతూ – రాష్ట్రంలో చంద్రబాబు నివాసం పై దాడికి యత్నంను తప్పుబడుతున్నాం.. తీవ్రంగా ఖండిస్తున్నాం. రాజకీయాల్లో ఇలాంటి ధోరణి సరైంది కాదు. ప్రతిపక్ష నేత ఇంటిపై దాడికి పూనుకోవడం ముమ్మాటికీ తప్పు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దీనిని ఖండించాలి. వైసిపి కేడర్ను అదుపుచేయాలి. మాజీ సీఎం ఇంటిపై దాడి చేస్తుంటే పోలీస్ లు ఏమిచేస్తున్నస్తురు. నెల్లూరు లో పాదయాత్ర చేస్తుంటే ఇంతమంది పోలీసులు ఉన్నారు.. మరి అక్కడెందుకు లేరు. – రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ మలులో లో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు 40 ఏళ్లు రాజకీయాల్లో ఉన్నారు వ్యక్తిగత విమర్శలు చేయకూడదని అన్నారు. విమర్శలు వ్యక్తిగతంగా ఉండకూడదు..సైద్ధాంతికం ఉండాలి. రాష్ట్రంలో ఇంత జరుగుతున్న హోమ్ మంత్రి ఏమి చేయలేని పరిస్థితిలో ఉండడం శోచనీయం. రాష్ట్రం లో అన్ని రంగాలను కేంద్రంలో మోడీ ప్రభుత్వం కార్పొరేట్ల చేతుల్లో పెడుతోంది. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల వ్యతిరేక విధానాలను నిరసిస్తూ... సెప్టెంబర్ 27న దేశవ్యాప్త సమ్మెకు మద్దతు గా పాదయాత్ర. – త్యాగాలతో సాధించుకున్న విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ను అడ్డుకుంటాం.. కాపాడు కుంటామని అన్నారు.

# వ్యవసాయ సలహా మండలి భేటీ

కాకినాడ సెప్టెంబర్ 18, (న్యూస్ పల్స్) జిల్లాలో క్షేత్ర స్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల సత్వర పరిష్కారానికి వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్, డ్రైనేజీ, ఇరిగేషన్ శాఖలతో కూడిన మండల స్థాయి కమిటీలు కీలకపాత్ర పోషించాలని జాయింట్ కలెక్టర్ (రెవెన్యూ) డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. కాకినాడ కలెక్టరేట్లో జిల్లా స్థాయి వ్యవసాయ సలహా మండలి కమిటీ సమావేశం ఛైర్మన్ మోటూరి సాయి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో జేసీ జి.లక్ష్మీశ, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, కమిటీ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ ఆరుగాలం శ్రమించి రైతులు పండిస్తున్న పంటకు గిట్టుబాటు ధర కల్పించి, రైతులకు మేలు జరిగేవిధంగా వ్యవసాయ సలహా మండలి సభ్యులు కృషి చేయాలన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రతి సలహా మండలి సమావేశంలో అనేక అంశాలపై సభ్యులు చర్చించడం ద్వారా కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయన్నారు. వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్, డ్రైనేజ్, ఇరిగేషన్ అధికారులు, జిల్లా వ్యవసాయ సలహా మండలి నియోజకవర్గ సభ్యులు, సలహా మండలి ఛైర్మన్ తో కూడిన మండల స్థాయి కమిటీలు డ్రెయిన్ల ఆక్రమణల తొలగింపు పై కీలక పాత్ర పోషించి, నీటి సమస్యను పరిష్కరించే విధం గా కృషి చేయాలని జేసీ ఆదేశించారు. గ్రామ, మండల, స్థాయి సమావేశాలలో సభ్యులు లేవనెత్తిన అంశాలకు శాఖా పరంగా తీసుకుంటున్న చర్యలను ఒక నివేదిక రూపంలో తయారు చేసి జిల్లా స్థాయికి పంపించాలన్నారు.రబీ పంటకు డీఏపీకి బదులుగా కాంప్లెక్స్ ఎరువులు వాడే విధంగా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. పొలంబడి కార్యక్రమం సక్రమంగా నిర్వహించడంతో పాటు వ్యవసాయ సలహా మండలి సభ్యులను భాగస్వామ్యం చేయాలని జేసీ అధికారులకు సూచించారు. అధిక వర్షాలు, వరదల సమయంలో పంట దెబ్బతినకుండా కాలువలపై ఆక్రమణలను తొలగించే విధంగా డ్రైనేజీ,ఇరిగేషన్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఛైర్మన్ మోటూరి సాయి తెలిపారు. రైతుల సమస్యలు తమ దృష్టికి వచ్చిన వెంటనే పరిష్కరించే విధంగా మండల స్థాయి కమిటీ ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాలలో వరికి బదులుగా మొక్కజొన్న లేదా అపరాలు సాగు చేసే విధంగా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. పిఠాపురం పరిసర ప్రాంతాల్లో సక్రమంగా పంట నీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ప్రస్తుతం వరి పంట పొట్ట దశలో ఉన్నందున నీటి కొరత లేకుండా చూడాలని, ఇప్పటి నుంచే ధాన్యం కొనుగోలు కేంద్రాల పై ప్రత్యేక దృష్టి పెట్టి రైతులకు మేలు జరిగే విధంగా చేయాలని పిఠాపురం నియోజకవర్గం సలహా మండలి సభ్యులు జీవి మోహన్ రావు తెలిపారు. డ్రైనేజీ, ఇరిగేషన్ కి సంబంధించి కాలువల్లో పూడిక తీసిన ఫోటోలు కనీసం నెలకు ఒకసారి యాప్ లో అప్లోడ్ చేసే విధంగా చూడాలని రామచంద్రాపురం నియోజకవర్గ సలహా మండలి సభ్యులు దామిశెట్టి సత్యనారాయణ మూర్తి తెలిపారు. కరప మండలం భావారం డ్రైనేజికి ఆనుకొని లేఅవుట్ వేయడం ద్వారా చుట్టుపక్కల పంటలు మునిగిపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని కాకినాడ గ్రామీణ నియోజకవర్గం సభ్యులు బోండా సూర్య నారాయణ తెలిపారు. రైతులకు ఎంతగానో ఉపయోగపడే వేప నూనెను రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అందుబాటులో ఉంచాలని, ప్రకృతి వ్యవసాయం పట్ల రైతులను ప్రోత్సహించే విధంగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, తుల్యభాగ, ఇతర కాలువల పూడిక పనులకు సంబంధించి ఆయా పరిధిలో ఉన్న పరిశ్రమల ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని మండపేట నియోజవర్గం సలహా మండలి సభ్యులు పి.సత్యనారాయణ తెలిపారు. తొలుత జిల్లా వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్ ఎన్ విజయ్ కుమార్ గత ఆగస్టు నెలలో జిల్లాస్థాయి సలహామండలి సమావేశంలో అంశాలను వాటి పురోగతిపై చర్చించారు. అదేవిధంగా సెప్టెంబర్ నెలలో గ్రామ, మండల స్థాయి సలహామండలి సమావేశంలో తీర్మానించిన వివిధ అంశాలను వివరించారు. ఈ సమావేశంలో ఉద్యాన శాఖ డీడీ రామ్మోహన్ రావు, ఎల్డీఎం ఎస్ శ్రీనివాస్ రావు, వ్యవసాయ శాఖ డీడీ విటీ రామారావు, పశుసంవర్ధక,ఏడీఏ పద్మశ్రీ, డ్రైనేజీ, ఇరిగేషన్ అధికారులు, ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యన్నపై పిర్యాదు చేసిన వైకాపా నేతలు

గుంటూరు సెప్టెంబర్ 18, (న్యూస్ పల్స్)మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు చేసిన వ్యాఖ్యలపై వైసీపీ నేతలు రూరల్ ఎస్పీ విశాల్ గున్నీకి పిర్యాదు చేసారు. ఎస్పీని కలసిన బృందంలో ఎమ్మెల్యేలు మేరుగ నాగార్జున, మద్దాలిగిరి, ముస్తఫా, ఎమ్మెల్సీ అప్పిరెడ్డి , మేయర్ కావటి మనోహర్ తదితరులు వున్నారు. మేరుగ నాగార్జున మాట్లాడుతూ సభ్యసమాజంలో మానవమృగం, బలిసిన అడ్డగాడిద లాగా అయ్యన్నపాత్రుడు మాట్లాడారని విమర్శించారు. రాజ్యాంగ వ్యవస్థను తక్కువ చేసే విధంగా అయ్యన్నపాత్రుడు మాట్లాడారు. రాష్ట్రంలో మొదటి దళిత హోంమంత్రిని కించపరిచేలా అయ్యన్నపాత్రుడి వాఖ్యలు చేశారు. మా చట్టాలను అవహేళన చేసిన అయ్యన్నపాత్రుడుపై ఎస్సీఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయలని పిర్యాదు చేశాం. మహిళలపై టీడీపీ నాయకులకు ఎంత గౌరవం ఉందో నిన్న అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యల ద్వారా అర్థం అవుతుంది. చంద్రబాబు కుయుక్తులు ఈ రాష్ట్రంలో చెల్లవు. ఆబోతులాగా బలిసి అయ్యన్నపాత్రుడిని వెంటనే అరెస్టు చేయాలని పిర్యాదు చేశాం. రాష్ట్రంలో టీడీపీ శవ రాజకీయాలు చేస్తుంది. అయ్యన్నపాత్రుడు ఎలా రాజకీయంగా ఎదిగారో నర్సీపట్నంలో చెట్టూ పుట్టను అడిగినా తెలుస్తోందని అయన అన్నారు.

## అన్నయ్య అయ్యన్నపై మండిపడ్డ తమ్ముడు సన్యానిపాత్రుడు

నర్సీపట్నం సెప్టెంబర్ 18, (న్యూస్ పల్స్)మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు పై అయన తమ్ముడు, వైసీపీ నేత సన్యాసిపాత్రుడు స్పందించారు. నిన్న టీడీపీ నాయకుడు అయ్యన్నపాత్రుడు ముఖ్యమంత్రిని నోటికొచ్చినట్లు మాట్లాడాడు. సభ్యసమాజంలో ఎవరూ సమర్ధించే రీతిలో ఆయన మాటలు లేవు. ముఖ్యమంత్రి చేస్తున్న పరిపాలనను తట్టుకోలేక ఇలాంటి మాటలు మాట్లాడుతున్నారు. మా ఎమ్మెల్యే జోగి రమేష్ నిరసన చయాలని చంద్రబాబు ఇంటికి వెళ్లారు. ఆయన మీద తిరగబడి దాడి చేసి.. కారు అద్దాలు ధ్వంసం చేసారు. బుద్ధ వెంకన్న, టీడీపీకి చెందిన గుండాలు దాడి చేసి ఉద్రిక్తత కల్పించారు. అసలు నిరసన తెలపాల్సిన అవసరం ఎందుకు వచ్చింది.. దానికి కారణం ఎవరని అన్నారు. బుద్దా వెంకన్న లాంటి రౌడీలను కాపలా పెట్టుకుని ఇలా దాడి చేశారు. 9) నిన్న కోర్ట్ ఇచ్చిన తీర్పును చూసి తట్టుకోలేక ఇలా డైవర్ట్ చేయడానికి చంద్రబాబు మాట్లాడించాడు. రేపు వచ్చే తీర్పు ఏమిటో రాష్ట్రం అంతా చూస్తుంది. ఎలా ఈ ఫలితాలను పక్కదోవ పట్టించాలని పెంపుడు కుక్కలతో మాట్లాడిస్తే చూస్తూ ఉరుకోమని అన్నారు. నర్సిపట్నం గంజాయి స్మగ్లింగ్ చేసి అయ్యన్నపాత్రుడు డాన్ గా తయారయ్యాడు. గతంలో నర్సీపట్నం మున్సిపల్ మహిళా కమిషనర్ ని బట్టలు ఊడదీస్తానన్నాడు. ఎన్ని అడ్డంకులు పెట్టినా ఫలితాలు ఇస్తున్నారని ఇలా వ్యక్తిగతంగా తిట్టిస్తున్నారు. అయ్యన్నపాత్రుడు అక్రమాస్తుల చిట్టా తీస్తాం.. దానిలో చంద్రబాబు వాటా ఎంతో తెలుస్తాం. నిన్న మాట్లాడేటప్పుడు అయ్యన్నపాత్రుడు ఎన్ని పెగ్గులు వేసాడు..? పెగ్గేనా.. గంజాయి కూడా తీసుకున్నారా..? ఈ ప్రభుత్వం గురించి. మా నాయకుడి గురించి మాట్లాడే అర్హత మీకు లేదు. 18) తండ్రీ కొడుకులు హైదరాబాద్ లో తలదాచుకుని ఫలితాలను పక్కదోవ పట్టించాలని ఇలాంటి కుయుక్తులు. చంద్రబాబుకి ఎన్నికలంటే ఎంత భయమే అందరికీ తెలుసు.. సొంతంగా గెలిచింది ఏనాడు లేదు. ఒంటరిగా చంద్రబాబు ఎన్నికలకు వెళితే 2019 ఫలితాలు వస్తాయి. ఈ రోజు కొడుకును కూడా మొరగడానికి రోడ్ల మీదకి పంపుతున్నాడు. ఇక్కడితో ఇది ఆగే పరిస్థితి కాదు... నోరు దగ్గర పెట్టుకుని మాట్లాడండి. అయ్యన్నపాత్రుడికి.. పిచ్చి కుక్కకు తేడా లేదు. మరోసారి మమ్మల్ని ప్రేరేపించి మీరు విపత్కర పరిస్థితులు తెచుకోవద్దు. మా ఎమ్మెల్యేపై, ఆయన వాహనంపై ఎవరుదాడి చేశారో కన్పిస్తోంది. బుద్దా వెంకన్న లాంటి రౌడీలను పెట్టుకుని దాడులు చేయించింది ఎవరు..? రాష్ట్రంలో టీడీపీ నాయకులను తాలిబన్లుగా మార్చి అఫ్ఘనిస్తాన్ లా మారుస్తున్నారని అన్నారు.

## టీటీడీ ఛైర్మన్ ను కలిసిన ఎమ్మెల్యే రోజా

తిరుమల సెప్టెంబర్ 18, (న్యూస్ పల్స్)తిరుమల తిరుపతి దేవస్థానము ఛైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి ఎమ్మెల్యే ఆర్కే రోజా శనివారం ఉదయం కలిసారు. నగరి నియోజకర్గంలో పరిధిలో ఆలయాల నిర్మాణాలు, పునరుద్ధరణ పనులు టీటీడి ద్వారా ఆర్థిక సహాయం అందించాలని కోరారు. తడుకు రైల్వే స్టేషన్ నుంచి అప్పలాయగుంట అభయహస్త వేంకటేశ్వర స్వామి ఆలయం వరకు రోడ్డు వెడల్పు పనులు, నింద్రలోని పురాతన ప్రసన్న వెంకటేశ్వర ఆలయం పునరుద్ధరణ పనులు చేపట్టాలని ఆమె కోరారు. ఈ మేరకు టిటిడి ఛైర్మన్ సుబ్బారెడ్డి కు ఆమె వినతిపత్రం అందజేసారు.

## కర్నూలులో గణేషుడి నిమజ్జనం

కర్నూలు సెప్టెంబర్ 18, (న్యూస్ పల్స్)కర్నూలు నగరంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు పూర్తిచేసుకొని నిమజ్జనానికి గణనాధులుబయలుదేరారు. ఈ గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని కర్నూలు నగర మేయర్ బి వై రామయ్య కర్నూలు ఎమ్మెల్యే ఆఫీస్ ఖాన్ పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి తదితరులు ప్రారంభించారు. సంప్రదాయబద్ధంగా కర్నూలు నగరంలోని రామ్ బొట్ల దేవాలయం దగ్గర మొదటి విగ్రహానికి సంప్రదాయబద్దంగా పూజలు చేసి ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కర్నూల్ మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి మోహన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకురాలు బైరెడ్డి శబరి బిజెపి రాష్ట్ర కార్యదర్శి కపిలేశ్వరయ్య విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మొదటి విగ్రహం నిమజ్జన కార్యక్రమం ప్రారంభం లో బాలికలు చేసిన కర్ర విన్యాసాలు ఆకట్టు కున్నాయి.వినాయక నిమజ్జనం నేపథ్యంలో కర్నూలు నగరంలో వాహన రాకపోకలు పైన నియంత్రణ విధించారు. అదే విధంగా దూర ప్రాంతాల నుండి కర్నూలు నగరానికి వచ్చే ఆర్టీసీ బస్సులను ఇతర వాహనాలను జాతీయ రహదారి మీదుగా దారి మళ్లించారు. నిమజ్జన కార్యక్రమంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో దాదాపు మూడు వేల మంది పోలీసులు డీఎస్పీలు సీఐలు ఎస్సైలు అడుగడుగునా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పూర్తిస్థాయి బంద్ బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తుల కోసం నగరంలోని వివిధ ప్రాంతాలలో మంచినీటి కేంద్రాలు చిత్రాన్నం పులిహోర దద్దోజనం లను పాల్గొనే భక్తుల కోసం ఏర్పాటు చేశారు

# పెచ్చలూడిపడి విద్యార్థికి గాయాలు

అనంతపురం సెప్టెంబర్ 18, (న్యూస్ పల్స్) అనంతపురం జిల్లా ఉరవకొండ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ఓ తరగతి గదిలో పైకప్పు పెచ్చులుడి పడడంతో జస్వంత్ అనే విద్యార్థి తలకి గాయాలయ్యాయి. వెంటనే పాఠశాల ఉపాధ్యాయులు ఆసుపత్రికి తరలించగా చికిత్స చేసిన వైద్యులు ప్రమాదం లేదని తెలిపారు. పెచ్చులుడిన ప్రదేశంలో బియ్యం సంచులు ఉండడంతో ప్రమాద తీవ్రత తగ్గిందని లేదంటే విద్యార్థుల పై నేరుగా పడి పరిస్థితి తీవ్రంగా ఉండేదని ఉపాధ్యాయులు తెలిపారు. 2009లో నూతనంగా పాఠశాల భవనాలు నిర్మించినప్పటికి పనులు నాసిరకంగా చేయడం వల్లే పెచ్చులుడి.. ప్రమాదం జరిగిందని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు అంటున్నారు. వెంటనే ఇంజినీర్లు ద్వారా పాఠశాల భవనాల నిర్మాణాలను పరీక్షించాలని లేదంటే తీవ్రమైన నష్టం జరుగుతుందని వాపోయారు.

## భైంసాలో భారీ బందోబస్తు

నిర్మల్ సెప్టెంబర్ 18, (న్యూస్ పల్స్)నిర్మల్ జిల్లా సమస్యాత్మక ప్రాంతం అయిన భైంసా లో గణేష్ నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. నిమజ్జనానికి 500 మంది పోలీసులతో భారీ బందోబస్తు, 150 సీసీ కెమెరాలతో ప్రత్యేక నిఘా ఏర్పాట్లు చేసారు. ఒక అదనపు ఎస్పీ తో పాటు ఇద్దరు ఏ ఎస్పీలు,3 డిఎస్పీలు,11 మంది సీఐ లు,36 ఎస్సై లు, 251 మంది కానిస్టేబుళ్లు,37 హోంగార్డు లతో భారీ బందోబస్తు ఏర్పాటు చేసారు. వీటితో పాటు 10 పికెటింగ్ పాయింట్లు,6 బైక్ పార్టీ లతో గస్తీ కాయనున్న పోలీసులు..వీటితో పాటు 120 మంది వాలంటరీ లను ఏర్పాటు చేశారు. అన్ని దుకాణ సముదాయాలు అన్ని మూసివేయాలని ఆదేశాలు ఇచ్చారు. ఉదయం 10 :30 నిమిషాలకు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిమజ్జనం పూజలు చేసి శోభాయాత్ర ప్రారంభించారు.

# జెడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికలు కౌంటింగ్ నేడే



ఎమ్మిగనూరు సెప్టెంబర్ 18, ( విభారె) సర్కిల్ లోని ఎమ్మిగనూరు రూరల్, నందవరం మరియు గోనెగండ్ల మండలాలకు సంబంధించిన జెడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల కౌంటింగ్ రేపటి దినం అనగా ఈ నెల 19వ తారీఖున నందవరం మండలం కు సంబంధించి ఎమ్మిగనూరు టౌన్ లోని బాయ్స్ జూనియర్ కాలేజ్ ఆవరణ యందు, ఎమ్మిగనూరు మండలం మరియు గోనెగండ్ల మండలానికి సంబంధించి బనవాసి లోని జవహర్ నవోదయ విద్యాలయం నందు ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ అనేది జరుగుతుంది. ఈ ప్రక్రియకు సంబంధించి ఎమ్మిగనూరు రూరల్ సర్కిల్ పరిధిలోని మూడు మండలాల ఎంపీటీసీ, జడ్పిటిసి పోటీదారులకు వారి ఏజెంట్లకు మరియు ప్రజలకు పోలీసు వారి సూచనలు ఏమనగా కౌంటింగ్ సెంటర్ లోకి రేపు ఉదయము 6:30 గంటల నుండే అనుమతించటం జరుగుతుంది. కౌంటింగ్ సెంటర్ కు వచ్చేటువంటి అభ్యర్థులు వారి ఏజెంట్స్, రెవెన్యూ అధికారులు ఇచ్చినటువంటి గుర్తింపు కార్డులు ధరించవలెను, వారి సెల్ ఫోన్లను కౌంటింగ్ సెంటర్ లోపలికి అనుమతించడం జరగదు, మీయొక్క వాహనాలను కూడా నిర్దేశించినటువంటి పార్కింగ్ స్థలాల్లో ఆపి రావలెను, అదేవిధంగా కోవిడ్ 19 నియమాల ప్రకారం తప్పకుండా మాస్కు ధరించి రావలెను, అదేవిధంగా రెండు డోసులు వ్యాక్సిన్ వేయించుకున్నట్లుగా ధ్రువ పత్రము లేదా రాపిడ్ కోవిడ్ టెస్ట్ చేయించుకున్న నెగిటివ్ ధ్రువపత్రము తప్పనిసరిగా తమ వెంట తెచ్చుకుని చూపించవలెను పై నిబంధనలను పాటించని వారిని ఎటువంటి పరిస్థితులలోనూ కౌంటింగ్ కేంద్రాల్లోని కి అనుమతించబడదు. అలాగే ఎన్నికల కౌంటింగ్ లో గెలుపొందిన అభ్యర్థులు లేదా ఓడిపోయిన అభ్యర్థులు ఎవరైనా సరే సమన్వయం పాటించి గెలుపు ఓటములను సమానంగా స్వీకరించి మీయొక్క గ్రామాల పరిధిలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులకు సహకరించాలి. అదేవిధంగా గా గెలుపు పొందిన అభ్యర్థులు ఎటువంటి పరిస్థితులలోనూ విజయోత్సవ ర్యాలీలు, సభలు సమావేశాలు, బాణాసంచా కాల్చడం నిషేధించడమైనది. అట్లు నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాము. ఈరోజు ఎమ్మిగనూరు టౌన్ లోని బాయ్స్ జూనియర్ కాలేజ్ మరియు బనవాసి లోనే జవహర్ నవోదయ విద్యాలయం లోని కౌంటింగ్ ఏర్పాట్లను బందోబస్తు పరిశీలించడం అయినది - బి.ఎ.మంజునాథ్, సి.ఐ, ఎమ్మిగనూరు రూరల్ సర్కిల్

### ఆదోనిలో విద్యారంగ సమస్యల పరిష్కారానికై కరపత్రాలు విడుదల

# ఆదోని విద్యార్థి సంఘాల జేఏసీ


కౌతాళం సెప్టెంబర్ 18, ( విభారె) ఆదోనిలో విద్యారంగ సమస్యల పరిష్కారానికై ఉద్యమించాలని విద్యార్థి సంఘాలు జేఏసీ ఆధ్వర్యంలో స్థానిక భీమస్ హోటల్ నందు కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆదోని విద్యార్థి సంఘాల జేఏసీ గౌరవ సలహాదారులు సాబీర్ బాష,గౌరవ అధ్యక్షులు రామంజినేయులు, జేఏసీ చైర్మన్ నాగరాజు,కన్వీనర్ శ్రీనివాసులు,జాయింట్ కన్వీనర్ రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే అక్షరాస్యతలో వెనుకబడినటువంటి ఆదోని రెవెన్యూ డివిజన్ లోని గ్రామీణ విద్యార్థులు అరకొర వసతులతో ఎయిడెడ్ విద్యా సంస్థ అయినటువంటి ఆదోని ఆర్ట్స్ ఒసైన్సు కళాశాలలో చదువుతున్నారని,అలాంటి ఎయిడెడ్ కళాశాలను కూడా ప్రైవేటీకరణ చేసి గ్రామీణ విద్యార్థులకు విద్యను అందని ద్రాక్షలాగా చేశారని ఆవేదన వ్యక్తంచేశారు. ఆదోనిలోని ప్రజాప్రతినిధులు కేవలం ఎన్నికల సమయంలో తమ ఓటు బ్యాంకు కోసం విద్యార్థులను మభ్యపెడుతూ ప్రభుత్వ విద్యాసంస్థలను ఏర్పాటు చేస్తామని బూటకపు హామీలను తొక్కారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే, ఆదోనిలో ప్రభుత్వ విద్యాసంస్థలను ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ హాస్టళ్లకు సొంత భవనాలను నిర్మించాలని డిమాండ్ చేశారు.అలాగే గత ప్రభుత్వం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు కోసం విడుదల చేసిన జి. ఓ నెం"19 ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కో కన్వీనర్ లు శివరాం,శివలోకేశ్,నాయకులు దస్తగిరి,సోమశేఖర్, సూర్య,మల్లి, జయకర్,జానకిరామ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# పెదవులపై మొటిమలు; ఇవి మానడానికి తక్షణ పరిష్కారం



మొటిమలు ముఖంలోని ఏ భాగానైనా ప్రభావితం చేయవచ్చు. ఇది పెదాలకు కూడా వర్తిస్తుంది. పెదవులపై మొటిమ రావడం చాలా బాధాకరమైన విషయం. ఎందుకంటే ఆ ప్రాంతంలో చర్మం యొక్క సున్నితత్వం చాలా తక్కువగా ఉ ందని మనకు తెలుసు. సోరియాసిస్ తినడం మరియు మాట్లాడటం కష్టతరం చేస్తుంది. ఇది ఎర్రటి బుడగలుగా పెదవులపై మొదలై నెమ్మదిగా చీము నిండిన బుడగలుగా అభివృద్ధి చెందుతుంది. పెదవులపై ఒకేసారి బహుళ మొటిమలు కనిపించవచ్చు.మొటిమలకు చికిత్స చేయడానికి నేడు అనేక మందులు అందుబాటులో ఉన్నాయి. అయితే, మీరు దానిని ఎదుర్కోవడానికి కొన్ని సహజ మార్గాలు ఉన్నాయి. ఈ వ్యాసంలో మీరు మొటిమలకు చికిత్స చేయడానికి కొన్ని సహజ మార్గాల గురించి చదువుకోవచ్చు.పెదవులపై మొటిమ కారణంగా× మొటిమలు ధూళి, నూనె, బ్యాక్టీరియా లేదా మొటిమల వంటి రంధ్రాల మూసుకుపోతాయి.× పెదవుల చుట్టూ ఉన్న చర్మంలోని సేబాషియస్ గ్రంథులు అధిక నూనెను ఉత్పత్తి చేసినప్పుడు, అది రంధ్రాలను నిరోధించి, మొటిమలకు కారణమవుతుంది.× మీ పెదవులపై జిడ్డుగల లిప్ బామ్ లేదా పెట్రోలియం జెల్లీని అధికంగా ఉపయోగించడం వల్ల కూడా మొటిమలు వస్తాయి.× గడువు ముగిసిన సౌందర్య సాధనాలు లేదా మీ పెదాల చుట్టూ కఠినమైన రసాయనాలను ఉపయోగించడం వల్ల మొటిమలు ఏర్పడతాయి.× రుతుస్రావం మరియు ఇతర పరిస్థితులలో హార్మోన్ల మార్పులు లిప్ బామ్ పగిలిపోయేలా చేస్తాయి.× అధిక ఒత్తిడి మీ శరీరంలో మార్పులకు మరియు మొటిమలకు కారణమవుతుంది.× కొన్ని మందులు మీ చర్మం ఆకృతిని మార్చి, మొటిమలకు కారణమవుతాయి.ప్రతిరోజూ ఉదయం మరియు సాయంత్రం ఈ 7 చిట్కాలను క్రమం తప్పకుండా ఎలా చేయాలో మీకు తెలుసా?ప్రతిరోజూ ఉదయం మరియు సాయంత్రం ఈ 7 చిట్కాలను క్రమం తప్పకుండా ఎలా చేయాలో మీకు తెలుసా?పసుపుపసుపుతో మీరు పెదవులపై మొటిమలను తొలగించవచ్చు. కర్కుమిన్ యాంటీ ఇన్ఫ్లమేటరీ మరియు యాంటీఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉ ంది. పసుపును కొద్దిగా నీటిలో కలిపి మెత్తని పేస్ట్ లా చేయండి. మీ పెదవుల ప్రభావిత ప్రాంతానికి దీన్ని అప్లై చేసి, 10 నిమిషాల తర్వాత శుభ్రం చేసుకోండి. మొటిమల పరిమాణం తగ్గే వరకు రోజుకు రెండుసార్లు అప్లై చేయండి.మగ హార్మోన్లను స్రవించినప్పుడు మహిళలు ఎలాంటి సమస్యలు ఎదుర్కొంటారో మీకు తెలుసా?మగ హార్మోన్లను స్రవించినప్పుడు మహిళలు ఎలాంటి సమస్యలు ఎదుర్కొంటారో మీకు తెలుసా?ఆముదముశోథ నిరోధక లక్షణాలను కలిగి ఉన్న ఆముదం మీ శరీరంపై గాయాలను నయం చేయడానికి ఉపయోగిస్తారు. ఆముదం నూనెలోని రిసినోలిక్ యాసిడ్ పెదవుల రంధ్రాల వాపును తగ్గిస్తుంది. ప్రభావిత ప్రాంతానికి ఒకటి లేదా రెండు చుక్కల ఆముదం రాయండి మరియు రాత్రిపూట వదిలివేయండి. మరుసటి రోజు ఉదయం శుభ్రం చేసుకోండి.: ఈ సంప్రదాయ నివారణలు పొడి చర్మాన్ని తక్షణమే తొలగిస్తాయి ఈ సంప్రదాయ నివారణలు పొడి చర్మాన్ని తక్షణమే తొలగిస్తాయిపెరుగుమొటిమల వల్ల కలిగే అసౌకర్యాన్ని తగ్గించడానికి మరియు ఇన్ఫెక్షన్లను తగ్గించడానికి పెరుగు సహాయపడుతుంది. పత్తి వస్త్రం యొక్క ఒక చివరను గోరువెచ్చని నీటిలో ముంచి ప్రభావిత ప్రాంతంపై రాయండి. కాసేపటి తర్వాత కడిగేయండి. మీరు రోజుకు 3-4 సార్లు ఇలా చేస్తే మంచి ఫలితాలను చూడవచ్చు.టీ ట్రీ ఆయిల్మీ పెదవులు లేదా ఇతర ప్రదర్శనలలో మొటిమలను తొలగించడానికి మీరు టీ ట్రీ ఆయిల్ని ఉపయోగించవచ్చు. యాంటీ బాక్టీరియల్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు కలిగిన టీ ట్రీ ఆయిల్ అన్ని చర్మ రకాలకు అనుకూలంగా ఉంటుంది. ఏదైనా అలర్జీకి ప్యాచ్ టెస్ట్ తర్వాత మాత్రమే పెదవులపై రాయండి.టూత్ పేస్ట్టూత్పేస్ట్ మీ దంతాలకు మాత్రమే కాదు, మీ మొటిమలను తొలగించడంలో కూడా ప్రభావవంతంగా ఉంటుంది. టూత్పేస్ట్లోని హైడ్రోజన్ పెరాక్సైడ్ మరియు ఆల్కహాల్ మొటిమలను ఉపశమనం చేస్తాయి. ఇది మీ మొటిమలు త్వరగా ఆరిపోవడానికి సహాయపడుతుంది. మెంథాల్ వంటి కూలింగ్ ఏజెంట్ కూడా మీకు ప్రయోజనం చేకూరుస్తుంది.కలబందఅందం సంరక్షణకు పేరుగాంచిన కలబంద, మీ పెదవులపై మొటిమలను తొలగించడంలో సహాయపడుతుంది. కాటన్ క్లాత్ యొక్క ఒక చివరను వెచ్చని కలబందలో ముంచి, ప్రభావిత ప్రాంతంపై రుద్దండి. 10-15 నిమిషాలు ఆరనివ్వండి, తర్వాత శుభ్రం చేసుకోండి. ఇలా రోజుకు 4-5 సార్లు చేస్తే మొటిమలు మాయమవుతాయి.బెంజాయిల్ పెరాక్సైడ్పెదవులపై మొటిమలకు కారణమయ్యే బ్యాక్టీరియాను తొలగించడానికి బెంజాయిల్ పెరాక్సైడ్ మీకు సహాయపడవచ్చు. బెంజాయిల్ పెరాక్సైడ్ క్లెన్సర్లు, జెల్లు, క్రీమ్లు మరియు సబ్బుల రూపంలో లభిస్తుంది. మీరు ఉదయం మరియు సాయంత్రం ప్రభావిత ప్రాంతానికి దరఖాస్తు చేసుకోవచ్చు. అది ఎండిన తర్వాత, మీ ముఖాన్ని కడుక్కొని, మంచి మాయిశ్చరైజర్ రాయండి.


# భీమ్లా కోసం నిత్యా.. డేనియల్ కోసం ఎవరు?



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్-రానా దగ్గుబాటి ప్రధాన పాత్రల్లో సాగర్ చంద్ర దర్శకత్వంలో 'భీమ్లా నాయక్' తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. మలయాళ సినిమా 'అయ్యప్పనుమ్ కోషియమ్' కి రీమేక్ ఇది. మాతృకలో బిజు మీనన్ పోషించిన పాత్రను పవన్ కళ్యాణ్ పోషిస్తున్నారు. పృథ్వీరాజ్ పాత్రలో రానా నటిస్తున్నారు. ఇప్పటికే కొద్ది భాగం షూటింగ్ పూర్తయింది. పవన్-రానా లపై కీలక సన్నివేశాలు చిత్రీకరించారు. ఇందులో పవన్ భార్య పాత్రలో నిత్యామీనన్ నటిస్తున్నారు. నిత్య కూడా షూటింగ్ కి హాజరవుతున్నారు. అయితే ఇంకా రానా భార్య రోల్ కి హీరోయిన్ కుదరలేదు.కోలీవుడ్ నటి ఐశ్వర్యా రాజేష్ ని సంప్రదించగా ఆమె బిజీ షెడ్యూల్ కారణంగా కాల్షీట్లు సర్దుబాటు చేయలేకపోయారు. దీంతో మేకర్స్ ఆ పాత్రని ఫుల్ ఫిల్ చేసే పనిలో సీరియస్ గా సెర్చింగ్ చేస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో మలయాళం యువ నటి సంయుక్త మీనన్ ని రంగంలోకి దించాలని సంప్రదింపులు జరుపుతున్నారుట. నేచురల్ పెర్ఫార్మర్ కావాలనే సాగర్ చంద్ర పట్టుబడుతున్నారుట. అలాంటి ఔట్ పుట్ కేవలం మలయాళం.. కోలీవుడ్ నాయికల నుంచి తప్ప ఇతర భాషల భామల నుంచి తీసుకోలేమని భావిస్తున్నారుట. అందుకే పవన్ భార్య పాత్రకు నిత్యా మీనన్ ముందుగానే ఎంపిక చేసినట్టు తెలుస్తోంది.ముంబై.. బెంగుళూరు నటులైతే సన్నివేశాల్లో వాస్తవం పండదని భావించే సాగర్ చంద్ర మలయాళ నటులపై ఫోకస్ చేసినట్లు సమాచారం. మరి రానా సరసన నటించే ఛాన్స్ ఎవరు దక్కించుకుంటారో చూడాలి. ఇప్పటికే టాలీవుడ్ లో నివేథా థామస్..కీర్తి సురేష్.. అనుపమా పరమేశ్వరన్ లాంటి టాప్ క్లాస్ మలయాళ నటులు టాలీవుడ్ లో బిజీగా ఉన్నారు.ఈ ముగ్గురికి ఉత్తమ నటులుగా సౌత్ లో మంచి పేరుంది. అలాగే మియా జార్జ్..మాళవిక నాయర్..మాళవిక మోహన్.. నిత్యా నరేష్ లాంటి నటీమణులు ఉన్నారు. మరి సాగర్ చంద్ర మైండ్ లో ఎవరున్నారో? చూడాలి.పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఇమేజ్ కి తగ్గ కథ కంటెంట్ కుదిరితే ఏ రేంజు ఉంటుందో ఊహించగలం. చాలా గ్యాప్ తర్వాత పవన్ రీఎంట్రీ ఇస్తూ పింక్ రీమేక్ లో నటించారు. వకీల్ సాబ్ క్రిటిక్స్ ప్రశంసలతో బాక్సాఫీస్ వద్ద చక్కని వసూళ్లు సాధించింది. కరోనా సెకండ్ వేవ్ వల్ల పంపిణీదారులు నష్టపోవాల్సి వచ్చింది కానీ ఇది హిట్టు టాక్ తెచ్చుకున్న సినిమా.ఇప్పుడు పవన్ నటిస్తున్న సినిమాల్లో భీమ్లా నాయక్ పైనా అభిమానుల్లో అత్యంత ఆసక్తి నెలకొంది. ఇది పవన్ ఇమేజ్ ని పెంచే సినిమా అనడంలో ఎలాంటి సందేహం లేదని టాక్ వినిపిస్తోంది. అందుకు సాక్ష్యంగా ఇటీవల రిలీజైన మోషన్ టీజర్ సహా పాట యువతరంలో పదే పదే చర్చకు రావడం కనిపిస్తోంది. పవన్ కళ్యాణ్ నుండి అభిమానులు చాలా కాలంగా కోరుకుంటున్న కంటెంట్ తో ఈ మూవీ తెరకెక్కుతోంది. ఇకపోతే డేనియల్ శేఖర్ లుక్ రాకతో రానా పాత్ర ఎలా ఉంటుందో అర్థమవుతుంది. పవన్ - రానా ఇద్దరి పాత్రలను కథానుసారం ఆసక్తికరంగా తీర్చిదిద్దారని తెలుస్తోంది. భీమ్లా నాయక్ 12 జనవరి 2022 సంక్రాంతి స్పెషల్ గా విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. పవన్ - రానా కెరీర్ లో ఇది ది బెస్ట్ గా నిలుస్తుందని ఇప్పటికే ఫీలర్స్ కనిపిస్తున్నాయి. సాగర్ చంద్ర పనితనం ఉ న్న దర్శకుడు. ఆ స్థాయిలో నిలబెడతాడనే ఆశిస్తున్నారు.


# కొరటాల కొత్త ప్రయత్నాలు

టాలీవుడ్ లో టాప్ స్టార్ డైరెక్టర్స్ జాబితా తీస్తే అందులో మొదటి వరుసలో ఉండే వ్యక్తి కొరటాల శివ అనడంలో సందేహం లేదు. ఇప్పటి వరకు అపజయం లేకుండా వరుస విజయాలతో దూసుకు వస్తున్న కొరటాల శివ మెగాస్టార్ చిరంజీవితో ఆచార్య సినిమా ను తీసి విడుదలకు సిద్దం చేశాడు. ఆ తర్వాత ఎన్టీఆర్30 సినిమా కు కూడా రెడీ అయ్యాడు. అతి త్వరలోనే ఎన్టీఆర్ 30 సినిమా పట్టాలెక్కబోతుంది. వచ్చే ఏడాది సమ్మర్ లోనే ఎన్టీఆర్ తో చేస్తున్న సినిమాను విడుదల చేస్తాడని




తెలుస్తోంది. ఇక ఆ తర్వాత కూడా బ్యాక్ టు బ్యాక్ సినిమాలను చేసేందుకు కొరటాల శివ పక్కా ప్లానింగ్ తో ఉన్నాడు. పెద్ద ఎత్తున అంచనాలున్న కొరటాల శివ సినిమాలు ప్రతీది కూడా బాక్సాఫీస్ వద్ద బిగ్గెస్ట్ విజయాలను దక్కించుకున్న సందర్బాలు ఉన్నాయి. అందుకే కొరటాల సినిమాలు అంటే జనాల్లో విపరీతమైన క్రేజ్ ఉంది. ఆయన బ్రాండ్ విలువ పెరిగిన నేపథ్యంలో దాన్ని ఉపయోగించుకునేందుకు సిద్దం అయ్యాడు.ప్రస్తుతం ఓటీటీ టైమ్ నడుస్తోంది. చిన్న సినిమాల నుండి పెద్ద సినిమాల వరకు అన్నింటికి కూడా ఓటీటీ లో మంచి ఆధరణ ఉంది. అందుకే ఓటీటీ లో తమ సినిమాలను విడుదల చేసేందుకు మేకర్స్ కూడా సిద్దం అవుతున్నారు. ఈ సమయంలోనే కొత్త ఫిల్మ్ మేకర్స్ కు కూడా ఓటీటీ ప్లాట్ ఫామ్ చక్కని అవకాశాలను ఇస్తుంది. తెలుగు లో ఓటీటీ సినిమాలు మరియు వెబ్ సిరీస్ లు ఎక్కువ అవుతున్నాయి. స్టార్స్ కూడా ఓటీటీల వైపు మొగ్గు చూపుతున్న ఈ నేపథ్యంలో ఖచ్చితంగా ముందు ముందు ఓటీటీ ల జోరు పెరుగుతుందని అంటున్నారు. అందుకే ఓటీటీ సినిమాల మార్కెట్ లోకి పెద్ద దర్శకులు మరియు నిర్మాతలు కూడా జాయిన్ అవుతున్నారు. తాజాగా కొరటాల శివ కూడా ఓటీటీ సినిమాల విషయమై దృష్టి పెట్టినట్లుగా సమాచారం అందుతోంది.తన వద్ద ఉన్న స్టోరీ లైన్స్ తో పాటు కొత్త దర్శకుల వద్ద ఉన్న కథలతో లో బడ్జెట్ సినిమాలను ఓటీటీ కోసం నిర్మించాలని భావిస్తున్నాడు. ఒకొక్కటి చొప్పున బ్యాక్ టు బ్యాక్ ఓటీటీ ల ద్వారా సినిమాలను కొరటాల శివ విడుదల చేయబోతున్నట్లుగా చెబుతున్నారు. ప్రస్తుతం అందుకు సంబంధించిన ఏర్పాట్లు జరుగుతున్నాయి. సొంత నిర్మాణ సంస్థను కొరటాల ఏర్పాటు చేస్తాడా లేదంటే సన్నిహితులతో కలిసి భాగస్వామ్యంలో ఈ వెబ్ మూవీస్ ని నిర్మిస్తాడో చూడాలి. మంచి ప్రతిభ ఉన్న వారికి మంచి అవకాశం గా ఇది ఉంటుందని.. అలాగే ప్రేక్షకులకు ఓటీటీ ద్వారా మంచి సినిమాలు కూడా అందుతాయి అంటూ కొరటాల సన్నిహితులు అంటున్నారు. అతి త్వరలోనే కొరటాల నుండి ప్రకటన వస్తుందని అంటున్నారు. బాలీవుడ్ కు చెందిన ప్రముఖులు ఇప్పటికే ఓటీటీ ఎంట్రీ ఇచ్చారు. సౌత్ నుండి కూడా మెల్ల మెల్లగా స్టార్స్ ఓటీటీ ఎంట్రీ ఇస్తున్న నేపథ్యంలో కొరటాల శివ ముందడుగు చాలా మందికి ఆదర్శంగా నిలుస్తుందనే నమ్మకం వ్యక్తం అవుతోంది.

# ప్రామిస్ బ్రేక్ చేస్తున్న 'ఆకాశవాణి' టీమ్




పలు విలక్షణ సినిమాలను తెలుగు ప్రేక్షకులకు అందించిన గుణ్ణం గంగరాజు తనయుడు అశ్విన్ గంగరాజు దర్శకత్వంలో రాజమౌళి ఫ్యామిలీ యూత్ ట్యాలెంట్స్ కలిసి మొదలు పెట్టిన సినిమా 'ఆకాశవాణి'. రాజమౌళి తనయుడు కార్తికేయ ఈ సినిమాకు మెయిన్ నిర్మాతగా మొదట్లో వ్యవహరించాడు. కాని కొన్ని క్రియేటివ్ విభేదాల కారణంగా కార్తికేయ బయటకు వచ్చేశాడు. ఆ తర్వాత సినిమా బాధ్యతలను ఇతరులు ఎత్తుకున్నారు. ఆ సినిమా కోసం దాదాపుగా రెండేళ్లకు పైగా జనాలు వెయిట్ చేస్తున్నారు. కరోనా కారణంగా ఆకాశవాణి చాలా చాలా ఆలస్యం అయ్యింది. షూటింగ్ పూర్తి అయిన తర్వాత కూడా విడుదల విషయంలో క్లారిటీ లేకుండా పోయింది. కొన్ని నెలల క్రితం టీజర్ ను విడుదల చేసి ఖచ్చితంగా థియేటర్లలోనే వస్తామంటూ ప్రామిస్ చేశారు.టీజర్ కు మంచి రెస్పాన్స్ రావడంతో పాటు ఇన్ని రోజులు ఓటీటీకి వెళ్లని కారణంగా ఏ సమయంలో అయినా ఆకాశవాణి థియేటర్లలో దిగే అవకాశం ఉందని అంతా భావిస్తున్నారు. ఈ సమయంలో చిత్ర యూనిట్ సభ్యులు థియేటర్ల హామీని మరచి సినిమాను ఓటీటీ స్ట్రీమింగ్ కు ఇచ్చేయబోతున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. పెద్ద ఎత్తున అంచనాలున్న ఆకాశవాణి సినిమా ఇప్పటికే విడుదల చేయడం చాలా ఆలస్యం అయ్యింది. ఇంకా సినిమాను విడుదల చేయకుండా ఉండటం వల్ల ఆర్థికంగా ఇబ్బందులు తలెత్తడంతో పాటు సినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తి కూడా తగ్గే అవకాశం ఉంది. అందుకే క్రేజ్ ఉన్న సమయంలోనే విడుదల చేస్తే బాగుంది. కాని ఇప్పట్లో థియేటర్లు దొరికే పరిస్థితి కనిపించడం లేదు. మంచి సమయంలో విడుదల చేస్తే మంచి వసూళ్లు నమోదు అయ్యే అవకాశం ఉంది. కాని మంచి డేట్లు అన్ని కూడా ఇప్పటికే బుక్ అయ్యాయి. వచ్చే ఏడాది సమ్మర్ వరకు వరుసగా సినిమాలు బ్యాక్ టు బ్యాక్ ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీగా ఉన్నాయి.ఆ కారణం వల్లే ఆకాశవాణి సినిమాను థియేటర్ రిలీజ్ కు వెళ్లాలని మేకర్స్ అనుకున్నా కూడా తప్పని పరిస్థితుల్లో ఓటీటీకి వెళ్లాల్సి వస్తుందని మేకర్స్ చెబుతున్నారు. భారీ అంచనాల నడుమ రూపొందిన ఆకాశవాణి సినిమాకు కీరవాణి తనయుడు కాళభైరవ సంగీతాన్ని అందించాడు. ఈ సినిమాలో సముద్రఖని కీలక పాత్రలో కనిపించడంతో పాటు పలువురు ప్రముఖ నటీ నటులు ఇందులో కనిపించబోతున్నారు. సినిమా కాన్సెప్ట్ తెలుగు ప్రేక్షకులకు చాలా విభిన్నంగా కొత్తగా అనిపిస్తుందని మేకర్స్ అంటున్నారు. ఈ సినిమా ను మధ్యలో విభేదాలు తలెత్తినా కూడా ఎక్కడ రాజీ పడకుండా అనుకున్నది అనుకున్నట్లుగా పూర్తి చేసినట్లుగా మేకర్స్ చెబుతున్నారు.దర్శకుడు అశ్విన్ తండ్రికి తగ్గ తనయుడు అనిపించుకునేందుకు తీవ్రంగా ప్రయత్నాలు చేశాడని ఆకాశవాణి సినిమాతో సంబంధం ఉన్న వారు చెబుతున్నారు. ఇక ఈ సినిమాను ఇటీవలే తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన సోనీలివ్ ఓటీటీ ప్లాట్ ఫామ్ ద్వారా విడుదల చేయబోతున్నారు.

# కోవిడ్ వచ్చినా పట్టించుకోరు..
# గెలుపే ముఖ్యం.. లేదంటే ఇక అంతే!



టీమిండియా ప్రధాన కోచ్ పదవి అంటే కత్తి మీద సాములాంటిదని రవిశాస్త్రి అన్నాడు. అభిమానుల అంచనాలు అందుకుంటే అంతా సవ్యంగా సాగుతుందని, లేనిపక్షంలో విమర్శల జడి కురుస్తుందని పేర్కొన్నాడు. జట్టు విజయం తప్ప ఓటమిని ఫ్యాన్స్ జీర్ణించుకోలేరని, వరుస పరాజయాల తర్వాత కనీసం ఒక్కసారైనా గెలవకపోతే పరిస్థితి దారుణంగా ఉంటుందని చెప్పుకొచ్చాడు. 2017లో భారత జట్టు హెడ్ కోచ్గా నియమితుడైన రవిశాస్త్రి హయాంలో టీమిండియా చెప్పుకోదగ్గ స్థాయిలో రాణించిన సంగతి తెలిసిందే.ఇటీవలి ఆస్ట్రేలియా టూర్, ఇంగ్లండ్ ఇండియా పర్యటన, ఇండియా ఇంగ్లండ్ టూర్లోనూ కోహ్లి సేన విజయాలు సాధించడం ఇందుకు తాజా నిదర్శనం. ఇక ఇదిలా ఉంటే.. టి20 వరల్డ్కప్ తర్వాత తన పదవి నుంచి రవిశాస్త్రి తప్పుకోనున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. టీమిండియా దక్షిణాఫ్రికా టూర్ వరకు అందుబాటులో ఉండాలని బీసీసీఐ కోరినా, ఆయన అందుకు నిరాకరించినట్లు తెలుస్తోంది.ఈ నేపథ్యంలో 'ది గార్డియన్'కు రవిశాస్త్రి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. ఇంగ్లండ్ పర్యటనలో భాగంగా బుక్ లాంచ్ చేసిన రవిశాస్త్రికి కరోనా సోకిన సంగతి తెలిసిందే. ఫలితంగా ఇతర కోచ్లు ఐసోలేషన్కు వెళ్లడం, ఐదో టెస్టుకు ముందు టీమిండియా అసిస్టెంట్ ఫిజియో యోగేశ్ పర్మార్కు కోవిడ్ పాజిటివ్గా తేలడంతో మ్యాచ్ నిరవధికంగా వాయిదా పడింది. దీంతో రవిశాస్త్రిని ఫ్యాన్స్ విపరీతంగా ట్రోల్ చేశారు.ఈ నేపథ్యంలో అతడు మాట్లాడుతూ.. "మనకు కోవిడ్ సోకిందా లేదా అన్న విషయం గురించి వాళ్ల(అభిమానుల)కు అనవసరం. ఎప్పుడూ జట్టు గెలుపొందడమే వాళ్లకు కావాల్సింది. భారత జట్టుకు కోచ్గా ఉండటం అంటే బ్రెజిల్ లేదా ఇంగ్లండ్ ఫుట్బాల్ జట్టుకు కోచ్గా ఉన్నట్లే. అంచనాలు ఆ స్థాయిలో ఉంటాయి. ఆరు నెలల పాటు జట్టు మంచి విజయాలు సాధించినప్పటికీ.. ఆ తర్వాత ఒక్క ఓటమి ఎదురైనా మనల్ని టార్గెట్ చేస్తారు. కాబట్టి మనకు అప్పటికప్పుడు గెలుపు అవసరం. లేదంటే మనల్ని కాల్చుకుతింటారు. ఇమేజ్ డ్యామేజ్ చేసేందుకు వెనుకాడరు. అలాంటి సమయంలో ఇదిగో ఇలా నాలాగా దాక్కోవాల్సి వస్తుంది" అని పేర్కొన్నాడు. ఇక అక్టోబరులో ప్రారంభం కానున్న టీ20 వరల్డ్కప్నకు సన్నద్ధం కావడం గురించి రవిశాస్త్రి చెబుతూ.. "మా శాయశక్తులా కృషి చేస్తాం. మా స్థాయికి తగ్గట్లు ఆడితే గెలుపు ఖాయం. నిజానికి టెస్ట్ మ్యాచ్ అంటే ఒక రకమైన ఒత్తిడి ఉంటుంది. అదే టీ20 మ్యాచ్లను ఎంజాయ్ చేస్తూ ఆడవచ్చు. కప్ గెలిచే విధంగా అద్భుతమైన ప్రణాళికలు సిద్ధం చేసుకున్నాం" అని వెల్లడించాడు.ఇక ఎంతో మంది గొప్ప ఆటగాళ్లతో పనిచేశానని, డ్రెసింగ్ రూంలో మంచి వాతావరణం ఉంటుందన్న రవిశాస్త్రి.. ఈ మెగా టోర్నీ తర్వాత కాస్త బాధపడాల్సి వస్తుందని కోచ్ పదవి నుంచి తప్పుకునే విషయాన్ని చెప్పకనే చెప్పాడు. కాగా రవిశాస్త్రి స్థానంలో అనిల్ కుంబ్లే హెడ్ కోచ్ అయ్యే అవకాశాలు ఉన్నాయంటూ వార్తలు వినిపిస్తున్నాయి.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190